తెలంగాణలో రైల్వే నెట్ వర్క్ విస్తరణకు కేంద్రం ప్రాధాన్యతనివ్వాలి: ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




PCW
తెలుగు దినపత్రిక
PCW News Broadcasting PVT Ltd

చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్‌ను ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు




Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 09 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 07 జనవరి 2025

# మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

- అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా
- అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం
- ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అన్న రేవంత్
- రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం



**హైదరాబాద్,జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్టు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్

వివరాలు 2లో

## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం : ప్రధాని మోదీ



**హైదరాబాద్,జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్,

వివరాలు 2లో

## బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్



**హైదరాబాద్, 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రీన్‌కో 2022లో ఎన్నికల బాండ్లు ఇచ్చింది. 2023లో ఫార్ములా ఈ రేసు జరిగింది. కాంగ్రెస్, బీజేపీకి కూడా గ్రీన్‌కో బాండ్లు ఇచ్చింది. ఫార్ములా ఈ రేసు కారణంగా గ్రీన్ కో నష్టపోయింది. అందుకే మరుసటి ఏడాది స్పాన్సర్‌షిఫ్ నుంచి తప్పుకుంది. అది క్విడ్ ప్రోకో ఎలా అవుతుంది..? ఇది రేవంత్ రెడ్డి టీం చేస్తున్న

వివరాలు 2లో

# చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

- బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు హెచ్ఎంపీవీ వైరస్..
- శ్వాసకోశ వ్యాధుల మాదిరే ఉంటుందని వెల్లడి
- ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కేంద్ర ఆరోగ్య శాఖ
- కోవిడ్ ప్రోటోకాల్ పాటించాలని రాష్ట్ర ఆరోగ్యశాఖ సూచన




**న్యూఢిల్లీ/హైదరాబాద్,జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ విజృంభిస్తోన్న వార్తలు వస్తోన్న నేపథ్యంలో.. భారత్‌లోనూ ఈ కేసులు వెలుగు చూడటం కలవరపాటుకు గురిచేస్తోంది. దీనిపై స్పష్టతనిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ.. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. అయితే కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తేమంచిదని సూచించింది. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధులు అసాధారణ రీతిలో ఏమీ లేవని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. 'ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే హెచ్ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో,

వివరాలు 2లో

# బిఆర్ఎస్ శకం ముగిసింది

- వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం



**ఆదిలాబాద్,జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్‌నే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలా బాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ నేతలు పగటి కలలు కంటున్నార న్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాల నలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చే పనిలో ఉన్నట్లు చెప్పు కొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతు న్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ-కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడు తున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచ ంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వి నియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌ స్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరి ట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బం ది

## రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 3,35,27,925

- వివరాలు వెల్లడించిన తెలంగాణ ఎన్నికల సంఘం




## మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

గురువారానికి వాయిదా వేసిన ధర్మాసనం



**న్యూఢిల్లీ,జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అత్యున్నత న్యాయస్థానం సుప్రీం వాయిదా వేసిం ది. సోమవారం మోహన్ బాబు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మా సనం విచారణ చేపట్టింది. అయితే సీనియర్ న్యా యవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడంతో మోహన్ బాబు తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని పాస్ ఓవర్ కోరారు. అయితే ఇందుకు న్యాయమూర్తులు అంగీకరించ లేదు.

వివరాలు 2లో

# రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- వరంగల్‌లో ఎలక్ట్రిక్ బస్సులకు మంత్రుల ప్రారంభం
- ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామన్న మంత్రి పొంగులేటి



**వరంగల్,జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇదిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే

వివరాలు 2లో

## ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెట్టుబడి సాయం

- వ్యవసాయ భూములకే సాయం.. మంచి నిర్ణయం
- మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కితాబు



**హైదరాబాద్,జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెట్టుబడి సహాయం పెంచడానికి ధైర్యం కావాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వడం మంచి నిర్ణయమని అన్నారు. రేవంత్ ప్రభుత్వ పనితీరుపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. తనకు ఫార్ములా రేసుల గురించి ఎలా తెలుస్తుందన్నారు.

వివరాలు 2లో

PCW తెలుగు దినపత్రిక

మంగళవారం 07 జనవరి 2025

# త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం : ప్రధాని మోదీ

(మొదటి పేజీ తరువాయి)

గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును రూ. 428 కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, ఐదు లిఫ్ట్‌లు, ఐదు ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు.ప్రధాని మోదీ మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000 కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టి విటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధు నికంగా, శరవేగంగా జరుగుతోంది. వందే భారత్, అమృత్ భారత్, నమో భారత్ రైళ్లను ప్రవేశపెట్టాం. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ వంటి సౌకర్యాలు కల్పించాం. హైస్పీడ్ రైళ్ల కోసం డిమాండ్ పెరుగుతోంది. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. కోట్లాది మంది ప్రజలను వందే భారత్ రైళ్లు గమ్య స్థానాలకు చేర్చుతున్నాయి. గడిచిన పదేం డ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం. దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

# రాష్ట్రంలో ఓటర్ల సంఖ్య 3,35,27,925

## - వివరాలు వెల్లడించిన తెలంగాణ ఎన్నికల సంఘం



**హైదరాబాద్,జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** పంచాయతీల ఎన్నికలకు షెడ్యూల్ రాకముందే అధికారులు ఏర్పాట్లను ముమ్మరం చేస్తున్నారు. సవరించిన ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. తెలంగాణ రాష్ట్రంలో ఓటర్ల జాబితాను రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి సుదర్శన్ రెడ్డి ప్రకటించారు.తెలంగాణ రాష్ట్రంలో మొత్తం ఓటర్లు 3,35,27,925 ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇందులో పురుష ఓటర్లు 1,66,41,489 మంది, మహిళా ఓటర్లు 1,68,67,735 మంది, థర్డ్ జండర్ ఓటర్లు 2,829 మంది ఉన్నట్లు తెలిపారు. అలాగే యువ ఓటర్లు (వయస్సు 18–19 సంవత్సరాలు) 5,45,026 మంది, సీనియర్ ఓటర్లు (వయస్సు 85, అంతకంటే ఎక్కువ) 2,22,091 మంది, ఓవర్సీస్ ఓటర్లు 3,591 మంది, ఖచిఆ ఓటర్లు 5,26,993 మంది ఉన్నట్లు అధికారులు తెలిపారు. 18 నుంచి 19 సంవత్స రాల వయసున్న ఓటర్లు – 5,45,026, 85 సంవత్సరాలు దాటిన సీనియర్ ఓటర్లు – 2,22,091, ఎన్ఆర్ఐ ఓటర్లు – 3,591, ప్రత్యేక ప్రతిభావంతులు ఓటర్లు – 5,26,993 మంది ఉన్నారు. శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది, అత్యల్పంగా భద్రాచలంలో 1,54,134 ఓటర్లు ఉన్నారు.

# సంగారెడ్డి జిల్లాలో దారుణం

## - సాఫ్ట్‌వేర్ దంపతుల ఆత్మహత్య

**సంగారెడ్డి,జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ దంపతులు ఆత్మహత్య చేసుకోవడం స్థానికంగా కలకలం రేపింది. వివరాల్లోకి వెళ్తే.. సందీప్, కీర్తి అనే దంపతులు కుటుంబ కలహాలతో విరక్తి చెంది బలవన్మరణానికి పాల్పడ్డారు. సమాచారం అందుకున్న పోలీ సులు సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను పోస్ట్‌మార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెట్టుబడి సాయం

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థమైందని తెలిపారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఆర్థిక పరిస్థితి వల్ల చేయలేకపోతున్నామని ప్రజలకు వివరిస్తే అర్థం చేసుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని చెప్పారు. దళితులకు మూడు ఎకరాల భూమి విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. జైపాల్ రెడ్డి పేరు పెట్టడానికి కొందరు వ్యతిరేకించడం సరైంది కాదని చెప్పారు. నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వాలు ఇప్పటిదాక లేవు అని తెలిపారు. సేద్యయోగ్యమైన భూములకే పెట్టుబడి సహాయం ఇవ్వాలని తాను కూడా సూచించానని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, గుట్టలకు, రోడ్లకు రైతుబంధు తొలగించాలని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. తమపై అక్రమ కేసులు పెడుతున్నారని అంటున్న వాళ్లే ప్రభుత్వానికి గ్రిప్ రాలేదు అంటున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలపై కమిషన్లు వేసి ఆరు నెలలే అయింది. అప్పుడే రిజల్ట్ ఎలా వస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వంపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. టీటీడీ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్స్ అనుమతించినందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రభుత్వం ఆపిన పక్రియను కొత్త ప్రభుత్వం అనుమ తివ్వడం అభినందనీయమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.

# చైనా విజృంభణతో భారత్ అప్రమత్తం

(మొదటి పేజీ తరువాయి)

వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది‘ అని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధింత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్ లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు. శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు జన్యు పరివర్తన జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం మినహాయించి హెచ్‌ఎంపీవీ వైరస్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగాఖేద్కర్ ఓ మీడియా సంస్థతో చెప్పారు. ప్రస్తుత రకం వైరస్‌తో ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది ఇదివరకే తెలిసిన వైరస్. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం వరకు ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ని పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలోనే ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చికిత్స అవసరం అవుతుంది. సాధారణంగా 11ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. తొలిసారిగా దీనిని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు. ఈ క్రమంలో దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్‌ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్‌ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లూఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్‌ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది. హెచ్‌ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు, హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్‌ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. తరుచుగా సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలువు, దగ్గు విపరీతంగా ఉంటే.. తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

# మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. ‘హైదరాబాద్ నగర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.‘ అని రేవంత్‌రెడ్డి తెలిపారు. ‘మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.‘ అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.

# తెలంగాణలో రైల్వే నెట్ వర్క్ విస్తరణకు కేంద్రం ప్రాధాన్యతనివ్వాలి: ఐటీ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు




**హైదరాబాద్,జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):**భౌగోళికంగా ఉత్తర, దక్షణ ప్రాంతాలను కలుపుతున్న తెలంగాణా రాష్ట్రం రైల్వే కనెక్టివిటీలో మాత్రం పదో స్థానంలో ఉందని, జిల్లాలు, గ్రామాలను కలుపుతూ నెట్ వర్క్ ను మరింత విస్తరించేందుకు కేంద్రం చొరవ చూపాలని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు విజ్ఞప్తి చేశారులి. ‘చర్లపల్లి రైల్వే టెర్మినల్’ ప్రారంభోత్సవంలో రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆయన హాజరై ప్రసంగించారు. వెనకబడిన రాజస్థాన్ రాష్ట్రంతో పోలిస్తే ఇక్కడి నెట్ వర్క్ అందులో సగం మాత్రమే ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేసారు. ‘అభివృద్ధి, తలసరి ఆదాయంలో తెలంగాణ వేగంగా దూసుకెళ్తుంది. కానీ.. రైల్వే నెట్ వర్క్ విషయంలో మాత్రం చాలా వెనుకబడి ఉంది. ఈ పరిస్థితి మారాలి. కొత్త రైల్వే లైన్లను ఏర్పాటు చేయాలి. అలాగే ప్రస్తుతమున్న రైల్వే స్టేషన్ల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ఈ విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ చొరవ చూపాలి’ అని కోరారు. అత్యాధునిక హంగులతో కూడిన చర్లపల్లి రైల్వే టెర్మినల్ ను వర్చువల్ గా ప్రారంభించిన ప్రధాని నరేంద్ర మోదీకి తెలంగాణ ప్రజల తరఫున ధన్యవాదాలు.రాబోయే రోజుల్లో సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్ల కంటే చర్లపల్లిలో ఎక్కువ రద్దీ ఉండే అవకాశముంది. ప్రయాణీకులకు ఇబ్బందులు తలెత్తకుండా ఇక్కడ అప్రోచ్ రోడ్లు, ఇతర మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయాల్సిన అవసరముంది. ఈ విషయంలో కేంద్రం.. రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించాలి. ఇందుకు ప్రత్యేక గ్రాంట్ ను మంజూరు చేయాలి’ అని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీజీఐఐసీ ఈడీ పవన్ కుమార్, సీఈ శ్యాం సుందర్, జోనల్ మేనేజర్ అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ, కాంగ్రెస్‌కు కూడా గ్రీన్‌కో ఎన్నికల బాండ్లు ఇచ్చింది : కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

దుష్ప్రచారమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. పార్లమెంట్ ఆమోదించిన ఎన్నికల బాండ్లు అవినీతి ఎలా అవుతుంది. దేశ వ్యాప్తంగా అన్ని పార్టీకు వచ్చిన బాండ్లపై చర్చకు సిద్ధం అని కేటీఆర్ స్పష్టం చేశారు. ఫార్ములా ఈ కార్ రేసింగ్ నిర్వహించిన గ్రీన్‌కో సంస్థ ద్వారా బీఆర్ఎస్‌కు రూ. కోట్ల లబ్ధి చేకూరినట్లు ప్రభుత్వం పేర్కొంది. బీఆర్ఎస్ పార్టీకి ఎన్నికల బాండ్ల ద్వారా రూ. 41 కోట్లు చెల్లించినట్లు వెల్లడించింది. గ్రీన్‌కో, అనుబంధ సంస్థలు 26 సార్లు బాండ్లు కొన్నట్లు తెలిపింది. 2022లో ఏప్రిల్ 8 నుంచి అక్టోబర్ 10 మధ్య బాండ్లు కొన్నట్లు ప్రభుత్వం తెలిపింది. ఏప్రిల్ 8న 20 బాండ్లు, అక్టోబర్ 10న 6 బాండ్లు కొన్నట్టు ప్రభుత్వం వెల్లడించింది. ఫార్ములా–ఈ కారు రేసు కేసులో విచారణ నిమిత్తం కేటీఆర్ ఏసీబీ ఆఫీస్‌కు చేరుకున్నారు. అయితే న్యాయవాదులతో కలిసి విచారణకు రావడంపై పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఏసీబీ ఆఫీస్ ప్రధాన గేటు వద్దే కేటీఆర్ కారును అడ్డుకున్నారు. దీంతో సుమారు 45 నిమిషాలపాటు అక్కడే వేచి ఉన్నారు. తనను అడ్వకేట్ల సమక్షంలోనే విచారించాలని పట్టుబట్టారు. పోలీసులు అనుమతించకపోవడంతో విచారణకు హాజరు కాకుండా అక్కడి నుంచి వెనుతిరిగారు. అయితే ఈ క్రమంలో తన లిఖితపూర్వక స్టేట్‌మెంట్‌ను ఏసీబీ డీఎస్పీకి అందించారు. ఏసీబీ తనపై నమోదు చేసిన కేసులో తాను తెలంగాణ హైకోర్టును ఆశ్రయించిన విషయాన్ని అందులో ప్రస్తావిం చారు. అలాగే ‘తనకు పంపిన నోటీసులు కేసుకు సంబంధించి తన నుంచి సమాచారంతోపాటు సంబంధిత పత్రాలను ఏసీబీ కోరింది. అయితే అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇవ్వలేదు. అవి ఎలాంటి పత్రాలో స్పష్టత ఇచ్చి.. తనకు కొంత సమయం ఇవ్వాలని అందులో కోరారు. అదేవిధంగా రాజ్యాంగం, చట్టం తనకు కల్పించిన హక్కులను వినియోగించుకుంటూనే.. కేసు దర్యాప్తునకు హాజరై సహరిస్తానని తెలిపారు. అయితే హైకోర్టులో తాను వేసిన క్వాష్ పిటిషన్ తీర్పు రిజర్వులో ఉందని, తీర్పు వచ్చేదాకా తనకు గడువు ఇచ్చే అవకాశం పరిశీలించాలని’ ఏసీబీ డీఎస్పీ మజిద్ ఖాన్‌ని కోరారు.

# రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

(మొదటి పేజీ తరువాయి)

ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్ధిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర పక్రియ, అర్హులకు తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

# మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

(మొదటి పేజీ తరువాయి)

దీంతో కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. కొద్దిసేపటి తర్వాత సుప్రీంకోర్టు వద్దకు ముకుల్ రోహత్గీ చేరుకున్నారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ససేమిరా అన్న ధర్మాసనం.. గురువారానికి కేసు విచారణను వాయిదా వేసినట్లు తెలిపింది. గత సంవత్సరాంతంలో మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. ఆస్తి పంపకాల్లో తేడాలు రావడంతో మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య వివాదం చెలరేగింది. ఈ వివాదంలో మోహన్ బాబు, విష్ణు ఒక సైడ్ ఉండగా.. మనోజ్ మాత్రం మరో సైడ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో విష్ణు, మనోజ్ మధ్య తీవ్ర గొడవలు చోటు చేసుకున్నాయి. ఇద్దరూ పెద్దఎత్తున బౌన్సర్ల పెట్టి మరీ ఘర్షణకు దిగారు. అయితే డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ జల్‌పల్లిలోని తన నివాసంలోకి మనోజ్‌ను రానీయకుండా మోహన్ బాబు ఆపేశారు. అదే ఇంట్లో తన కుమార్తె ఉండడంతో మనోజ్ పెద్దఎత్తున తన అనుచరులు, జర్నలిస్టులతో ఇంట్లోకి ప్రవేశించేందుకు యత్నించారు. గేట్లు బద్దలు కొట్టి మరీ లోపలికి వెళ్లారు. గేట్లు బద్దలు కొట్టుకుని మనోజ్ ప్రవేశించడంతో మోహన్ బాబు ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇదే సమయంలో ఓ టీవీ ఛానల్‌కు చెందిన జర్నలిస్టు ఆయన్ను ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన మోహన్ బాబు.. రిపోర్టర్ వద్ద ఉన్న మైక్ లాక్కొని అతడిపైనే దాడి చేశారు. దీంతో జర్నలిస్టు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు.

# నూతన ఇ.వి (ఎలక్ట్రికల్) బస్సులను ప్రారంభించిన మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యేలు

**హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ ఆధ్వర్యంలో హనుమకొండలోని హయగ్రీవ చారి గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన ఎలక్ట్రికల్ (ఇ.వి )బస్సులను ముఖ్య అతిథులుగా పాల్గొని ప్రారంభించిన తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్,రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర అటవీ,దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖ,వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి, కే ఆర్ నాగరాజు,ఎంఎల్ సి బస్వరాజు సారయ్య, వరంగల్ పార్లమెంట్ సభ్యులు కడియం కావ్య, నగర మేయర్ గుండు సుధారాణి ,కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రాం రెడ్డి,రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య,జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అజీజ్ ఖాన్, వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ, రోడ్డు రవాణా సంస్థ అధికారులు,జిల్లా కలెక్టర్ లు పి.ప్రావీణ్య, సత్యశారద, ఎన్పీడీసీఎల్ చైర్మన్ తదితతరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన వాహనాలను మంత్రులు



జెండా ఊపి ప్రారంభించారు. మొత్తం 112 ఎలక్ట్రికల్ (ఇ వి)బస్సులను జిల్లాకు కేటాయించడం జరిగింది. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత 48 గంటల్లోనే అమలు చేసిన మొట్టమొదటి పథకం మహాలక్ష్మి పథకం. గడిచిన ఏడాది కాలంలో మహాలక్ష్మి పథకం ద్వారా ఇప్పటి వరకు 127 కోట్ల మహిళలు ప్రయాణాలు చేశారు. మహిళల్లో ఉచిత బస్సు పథకం ద్వారా సామాజిక అభ్యున్నతి కలిగింది. హనుమకొండ జిల్లా కేంద్రం నుంచి 112 ఇవి బస్సులు రాష్ట్ర నలుమూలలకు నడవనున్నాయి. ఇచ్చిన మాటలను కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అమలు చేస్తోంది. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి చక్కదిద్దుతూ రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నాం. పదేళ్లలో కనీస మౌళిక వసతులు కల్పించడంలో విఫలం అయిన గత పాలకులు కాంగ్రెస్ ప్రభుత్వం పై విషం చిమ్మే ప్రయత్నాలు చేస్తున్నారని, హనుమకొండలో మంత్రుల పర్యటన సందర్భంగా అక్కడక్కడ అడ్డంకులు సృష్టించాలని చూస్తున్నారన్నారు. మీకు ప్రజలే బుద్ధి చెప్పిన కూడా ఇంకా తత్వం మారకపోవడం సిగ్గుచేటన్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా గడిచిన కాలంలో సుమారు రూ. 4500 కోట్ల పై చిలుకు ఆదాయం మహిళలు పొదుపు చేసుకున్నారని, సంక్రాంతి పండుగ తరువాత కొత్త రేషన్ కార్డ్ లు, పెన్షన్లు పంపిణీ, ఇందిరా రైతు భరోసా పథకాలను రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉన్నతాధికారులు, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులను కలిసిన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లా అధికార ప్రతినిధి పసనూరి మనోహర్, రాష్ట్ర నేతలు





**హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** వరంగల్ పర్యటనలో భాగంగా ఆదివారం వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించుటకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి తో కలిసి షెడ్యూల్ హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి, వరంగల్ ఉమ్మడి జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసనూరి మనోహర్, రాష్ట్ర నేతలు మర్యాద పూర్వకంగా కలిశారు.

**మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణంపై వినతి పత్రం..**

వరంగల్ జిల్లాలో మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ భవన నిర్మాణము కొరకు ఉప ముఖ్యమంత్రి కి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకి వినతి పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల హక్కుల పరిరక్షణ సమితి జాతీయ కార్యదర్శి, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పసునూరి మనోహర్, జాతీయ ఉపాధ్యక్షులు చిన్నపెల్లి కొమురయ్య, రాష్ట్ర ఉపాధ్యక్షులు రడ పాక పరంజ్యోతి, రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ ఎర్ర చంద్రమౌళి, జిల్లా నాయకులు గుర్రపు యాదగిరి, బట్టు సమోధర్, పోలిమేర గోపి, దక్క ప్రభాకర్, అయితమల్లేష్, కొంద్ర తిరుపతి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చింతల సురేష్ స్వామి గృహంలో అయ్యప్ప స్వామి పడిపూజ



**తొర్రూరు ప్రతినిధి, జనవరి 6(పిసిడబ్ల్యు న్యూస్):** మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండల కేంద్రం లోని బీరప్ప నగర్ లో లయన్స్ క్లబ్ ఆఫ్ తోరూర్ టీచర్స్ ప్రెసిడెంట్ మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు చి0తల సురేష్ మానస గురుస్వామి గారింట్లో అయ్యప్ప స్వామి వారికి పడిపూజ మహోత్సవం మరియు అన్నపూజ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా పూజారుల వేద మంత్రోచ్చారణల మధ్య అయ్యప్ప స్వామికి పంచామృత అభిషేకాలు, మరియు వివిధ రకాల ఆకులతో అభిషేకం, మరియు వివిధ రకాల పూలతో పుష్పాభిషేకం చింతల సురేష్ మానస దంపతులతో ఘనంగా నిర్వహించడం జరిగింది. అయ్యప్ప స్వాముల భజనల మధ్య అయ్యప్ప స్వామి వారికి కనుల పండుగకు అభిషేకం, అలంకరణ చేయడం జరిగింది. అనంతరం హరిహర సుతుడు అయ్యప్ప స్వామికి అన్నంతో మరియు పండ్లతో పాత శివాలయం పూజారి చౌదరి శ్రీనివాస



శర్మ ఆధ్వర్యంలో అలంకరణ చేసి అన్నపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అటు 18 మెట్లలో కొలువైయున్న దేవతలను గురు స్వామి శ్రీ మాజేటి పూర్ణ నరసింహరావు మరియు పాటిమీద ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ రేణిగుంట్ల శివశర్మ 18 మెట్లలో కొలువై ఉన్న దేవతల గురించి వివరించి, అయ్యప్ప స్వామి మహత్యం గురించి వివరించి, పదునెట్టాంబడి వెలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పడిపూజను నిర్వహించుకుంటున్న గురుస్వామి చింతల సురేష్ గారు మాట్లాడుతూ అయ్యప్ప పడి పూజను మా ఇంట్లో నిర్వహించుకోవడం చాలా ఆనందంగా సంతోషంగా ఉందని, అదేవిధంగా ప్రతి సంవత్సరం అన్న పూజను నిర్వహిస్తున్నానని, అయ్యప్ప కృప అందరిపై ఉండాలని అన్నారు. అయ్యప్ప స్వాములకు, సివిల్ స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అయ్యప్ప స్వామి పూజకు పూజారులు వెన్నప్ప సంతోష్ శర్మ, పూజారి చౌదరి శ్రీనివాస్ శర్మ, సాకేత్ శర్మ, కౌశిక్ శర్మ, సీనియర్ గురుస్వాములు మరియు అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## 8న జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను విజయవంతం చెయ్యండి

● బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజు గౌడ్



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** జనవరి 8న హైదరాబాద్ ఇందిరాపార్క్ వద్ద విద్యార్థి సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరిగే బీసీ విద్యార్థుల సమర శంఖారావం సభను పెద్ద ఎత్తున వేలాది మంది విద్యార్థులు తరలివచ్చి విజయవంతం చేయాలని బీసీ విద్యార్థి సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు, కాకతీయ యూనివర్సిటీ ఇంచార్జ్ ఆరేగంటి నాగరాజు గౌడ్ పిలుపునిచ్చారు. హన్మకొండ అంబేద్కర్ విగ్రహం సెంటర్ నందు బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో బీసీ విద్యార్థుల సమర శంఖారావం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అధితిగా వచ్చిన బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు అరేగంటి నాగరాజు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న కూడా గత నాలుగు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న సుమారు 7500 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయకుండా నిర్లక్ష్యం చేస్తుంది, తక్షణమే ఫీజు రీయింబర్స్మెంట్, స్కాలర్షిప్ విడుదల చేయాలని, అదే విధంగా బీసీ విద్యార్థులకు 10,000 ర్యాంకు నిబంధనను ఎత్తివేసి ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల వలె మొత్తం ఫీజు ప్రభుత్వమే భరించాలని, ఫీజులు స్కాలర్షిప్లు మెస్ చార్జీలు నిధులు ప్రతి మూడు నెలలకు ఒకసారి గ్రీన్ ఛానల్ ద్వారా విడుదల చేయాలని, కామన్ ఫీజును పెంచాలని, ప్రైవేట్ యూనివర్సిటీలలో కూడా సామాజిక రిజర్వేషన్లు అమలు చేయాలని, అదేవిధంగా మహాత్మ జ్యోతిరావు పూలే విదేశీ విద్య ఓవర్సీస్ స్కాలర్షిప్ మంజూరు సంఖ్యను పెంచాలని, బీసీ గురుకులాలకు, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని, గురుకులాల్లో, సంక్షేమ హాస్టల్లో మౌలిక వసతులు కల్పించాలని, రాష్ట్ర రాజధాని హైదరాబాదులో 10 ఎకరాల్లో పూలే నాలెడ్జ్ సెంటర్ ను ఏర్పాటు చేయాలని ఈ ప్రధాన డిమాండ్లతోని బీసీ విద్యార్థుల సమర శంఖారావం పూరించబడుతుంది, కాబట్టి బీసీ విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తులో తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు సుమన్ రాజ్, ఉపాధ్యక్షులు గణేష్, ప్రచార కార్యదర్శి వేణుగోపాల్, కార్యవర్గ సభ్యులు శ్రీ సాయి, సురేష్, గణేష్, శ్రీనాథ్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను ఇంటర్నేషనల్ క్రీడా వేడుకలకు ఆహ్వానించిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** ప్రజాభవన్ లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కని, తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ ఛైర్మెన్ జంగా రాఘవ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఢిల్లీ లో జరగనున్న ఖోఖో వరల్డ్ కప్ 2025 జనవరి 13 నుండి 19 తారీకులో జరిగే ఈ వేడుకలో సుమారు 600 మంది క్రీడాకారులు మొత్తం 24 దేశాల నుండి పాల్గొననున్నారు. ఇందిరా గాంధీ స్టేడియం కాంప్లెక్స్ లో అట్టహాసంగా జరగానున్న ఈ ఇంటర్నేషనల్ వేడుకకు ఉప ముఖ్యమంత్రి ని ఆహ్వానించించారు. ఈ కార్యక్రమంలో సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, ఖో ఖో తెలంగాణ సెక్రటరీ కృష్ణ మూర్తి గౌడ్ పాల్గొన్నారు.





## వెల్గటూర్‌లో ప్రజావాణి: తహసిల్దార్ రాంపల్లి శేఖర్

**వెల్గటూర్, జనవరి 06 (పి.సి.డబ్ల్యూ.న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల తహసిల్దార్ కార్యాలయములో ప్రతి సోమవారం విధిగా నిర్వర్తించే కార్యక్రమానికి తహసిల్దార్ రాంపల్లి శేఖర్ మూడు దరఖాస్తులు వచ్చినట్లు తహసిల్దార్ ఒక ప్రకటనలో తెలిపారు. స్తంభంపల్లి గ్రామానికి చెందిన విద్యుత్ సమస్యపై దరఖాస్తు లాగా అను విద్యుత్ అధికారులకు పంపారు, పైడిపల్లి గ్రామానికి రహదారికి సంబంధించిన సమస్యపై ఎలగందుల చంద్రయ్య బద్రి బాబు దరఖాస్తు కార్యక్రమంలోడిప్యూటీ తహసిల్దార్ గంగాధర్, ఆర్.ఐ రాజేశ్వరి, ఏ.పీ.ఓ అనిల్, వెలుగు కమ్యూనిటీ కోఆర్డినేటర్ గంగారం, వ్యవసాయ ఏఈఓ అధికారులు పాల్గొన్నారు.

## చొప్పదండి బైక్ ర్యాలీలో పాల్గొన్న మేడిపల్లి సత్యం



**గంగాధర, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండిలో ఈరోజు ఝాన్సీ స్కూల్ నుండి ఎస్ ఆర్ ఆర్ కళ్యాణ మండపం వరకు కాంగ్రెస్ శ్రేణుల తో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరము మండల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విస్తృతస్థాయిలో సమావేశము లో పాల్గొన్న చొప్పదండిఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుక వెళ్లాలని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయము సాధించాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేసినారు ప్రజలు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కరాటే పోటీలలో 4 బంగారు పథకాలు సాధించిన బాలికలు






**బయ్యారం,జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** ఖమ్మంలో జరిగిన ఓపెన్ నేషనల్ కరాటే ఛాంపియన్ షిప్ పోటీలలో బయ్యారం ఉప్పలపాడు జెడ్పి ఎచ్ఎస్ పాఠశాల విద్యార్థినిలు బి.రక్షిత 9వ, తరగతి–స్వర్ణం,ఎన్.మానస–9వ,తరగతి– స్వర్ణం, జి.దీక్ష – 9వ, తరగతి – స్వర్ణం,కావేరి–9వ తరగతి–స్వర్ణం సాధించారు. కరాటే లో ఉత్తమ ప్రతిభ తో పథకాలు సాధించిన విద్యార్థినిలను బయ్యారం సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, పాఠశాల హెడ్ మాస్టర్ ఎన్.శ్రీనివాస్,కరాటే మాస్టర్ ఎ.విజయనిర్మల తో పాటు పాఠశాల ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన పలువురుని పరామర్శించిన ఎమ్మెల్యే జారె

**అశ్వరావుపేట, జనవరి 6,(పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్త గూడెం జిల్లా,అశ్వారావుపేట పట్టణంలో రోడ్డుప్రమాదంలో గాయపడ్డ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సుంకవల్లి వీరభద్రరావు . కుమారుడుని పరామర్శించి ప్రమాదానికి గల కారణం తెలుసుకొని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.అనంతరం కురిశెట్టి నాగబాబు కుమారుడు ప్రమాదంలో గాయపడగా పరామర్శించి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.



## గంగాధర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించిన కరీంనగర్ డిఐ ఈఓ జగన్మోహన్ రెడ్డి



**గంగాధర, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలం మధురానగర్ లో ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల గంగాధర లో మంచి ఫలితాల సాధన కొరకు కళాశాల ప్రిన్సిపల్ మరియు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది తమ సొంత ఖర్చులతో అల్పాహార కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమానికి ఇంకా ఎవరైనా దాతలు కూడా ఉంటే కళాశాల ప్రిన్సిపాల్ గారిని సంప్రదించి వారి యొక్క దాతృత్వాన్ని చాటుకోవాలని కోరారు. ఈ అల్పాహార కార్యక్రమాన్ని ప్రారంభించినందుకు విద్యార్థులు తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు .కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బిఎల్ఓతో తహసిల్దార్ రాంపల్లి శేఖర్ సమీక్ష



**వెల్గటూర్, జనవరి 06 (పి.సి.డబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలములోని బూత్ లెవెల్ అధికారులతో వెల్గటూర్ మండల తహసిల్దార్ రాంపల్లి శేఖర్ సమీక్ష సమావేశం సోమవారం తాసిల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. నూతనంగా వచ్చిన ఓటరు జాబితాను అందరి బియ్యంలకు అందజేస్తూ కొత్తవారికి ఆరు ఫామ్ నింపి సంబంధిత పత్రాలు జతచేసి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలనుకునే వారు చేసుకోమని చెప్పగలరు 100 సంవత్సరాలు నిండిన వృద్ధులను ఎంతమంది ఉన్నారో గుర్తించగలరు. వార్డుల విభజన జరిగినది ఎవరైనా వార్డులు అక్కడ ఇక్కడ పేరు నమోదైతే మార్చడానికి అవకాశం ఉంది. ఇంకా గ్రామములో ఎవరైనా పేరులు ఓటర్ లిస్టులు లేకుంటే వారికి తెలియజేసి సిక్స్ ఫామ్ నింపి ఆన్లైన్ చేయగలరు. మీకు ఇచ్చిన ఓటరు జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయంలో ఉంచగలరు.ఆర్ఐ రాజేశ్వరి సిబ్బంది బి ఎల్ వో లు పాల్గొన్నారు.

## రైతు భరోసా పెంచాలని బిఆర్ఎస్ నిరసన కార్యక్రమం

**- మండల అధ్యక్షులు అల్లం రవీందర్**



**చిట్యాల, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. పిలుపుమేరకు ...భూపాలపల్లి మాజీ శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి మరియు జిల్లా అధ్యక్షురాలు , వరంగల్ రూరల్ మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ గండ్ర జ్యోతి గార్ల ఆదేశానుసారం... చిట్యాల మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా పెంచాలని వివిధ రూపాల్లో నిరసన తెలపడం చేయడం జరిగింది. ఈ నిరసన కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అల్లం రవీందర్,మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, మడికొండ రవీందర్ రావు, PACS చైర్మన్ కుంభం క్రాంతికుమార్ రెడ్డి, చిట్యాల టౌన్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీధర్ గౌడ్, నాయకులు పిట్ట సురేష్ బాబు, పెరుమాండ్ల రవీందర్ గౌడ్, పాండ్రాల వీరాస్వామి,భైరం భద్రయ్య,చిలుముల రమణ చారీ, దామెర రాజు, ఏలేటి రాజు,మొలుగురి రాకేష్, వేణువంక శ్రీదేవి,చిదిరాల సరోజన,తోట్ల ఐలయ్య, నోముల నాగరాజు, కొల్లూరి మొగిలి, కాట్రేవుల కుమార్, మెడిపెల్లి శ్రీనివాస్,తాటిపెల్లి శ్రీనివాస్,ఎరుకొండ రఘు,చింతల రమేష్,కోడెల రాయమల్లు,నల్ల దేవేందర్ రెడ్డి, కనకం తిరుపతి,గుండా సురేష్, బొల్లా చందు, బుర్ర నాగరాజు, మర్రి నరేష్, దొడ్డే శంకర్, క్యాతం రమేష్, స్వామి,పోశాల అరవింద్,తదితరులు పాల్గొన్నారు

## గోల్డెన్ శాతవాహన సేవలకు గుర్తింపు





**కరీంనగర్ జిల్లా,జనవరి 05 (పిసిడబ్ల్యూ న్యూస్):** లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ రీజియన్ IX కాన్ఫరెన్స్లో పాల్గొన్న క్లబ్ లలో గోల్డెన్ శాతవాహన క్లబ్ కు గ్లోబల్ కాజెస్ లలో అవార్డులు రావడం జరిగింది, హంగర్ రిలీఫ్, విజన్, ఎన్విరాన్మెంటల్ ప్రొటెక్షన్, డయాబెటిస్, యూత్ ఎంపవర్మెంట్, హుమెనిటేరియన్ విభాగంలో ఆరు అవార్డులు, బ్యానర్ ప్రజెంటేషన్ లో రెండవ స్థానం రావడం ఎంతో సంతోషమని, సమాజంలో అవసరార్థులను గుర్తించి వారికి సేవచేయడం క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశ్యం అని, ఇది సభ్యులందరి యొక్క కృషి తోనే సాధ్యమవుతుందని అని క్లబ్ అధ్యక్షులు మానువాడ శంకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ననువాల గిరిధర్ రావు, ట్రెజరర్ కుంభోజు రమేష్ ఎల్ సి ఎఫ్ కో-ఆర్డినేటర్ అక్కినపల్లి అజయ్ కుమార్, సెకండ్ వైస్ ప్రెసిడెంట్ చిలుపూరి రాములు, థర్డ్ వైస్ ప్రెసిడెంట్ మమత వేణు,డైరెక్టర్లు మానవాడ వనజ, అక్కనపల్లి లక్ష్మి, కుంభోజు సమత, చిలుపూరి జ్యోతి, ననువాలహరిప్రియ, బిరుదుల ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కోటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దేవాదాయ,ఇరిగేషన్, రెవెన్యూ శాఖలతో సమీక్ష

- 2 లక్షల 99 వేల నిధులకు, మరో 3 లక్షల రూపాయలు ఎ.సి.డీ.పి. నిధుల మంజూరీకి హామీ: ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్





**వెల్గటూర్, జనవరి 06 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల లోని పార్వతి కోటేశ్వర స్వామి వారినీ సోమవారం ప్రభుత్వ విప్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. అనంతరం దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ నాయిని సుప్రియతో కలిసి ఇరిగేషన్,రెవెన్యూ మరియు ఇతర శాఖల అధికారులతో ఏర్పాటు చేసిన రివ్యూ సమావేశంలో పాల్గొని ఆలయ అభివృద్ధి మరియు ఇతరత్రా అంశాల పై అధికారులు వివరాలు అడిగి తెలుసుకొని ఇప్పటికే రెండు లక్షల 99 వేల రూపాయల నిధులు మంజూరై ఉన్నాయని ఇవి సరిపోవని అధికారులు సూచన మేరకు ఏ.సి. డి.పి. మూడు లక్షల రూపాయలు మంజూరి ఇస్తామని ఆయన అన్నారు. అధికారులకు సూచనలు సలహాలు ఆయన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి విషయంలో అధికారులు ఎక్కడ నిర్లక్ష్యం వహించారాదని,ఆలయానికి సంబంధించి పెండింగ్ పనులు ఏమి ఉన్న వెంటనే పూర్తి చేయాలని, ఆయన ఆదేశించారు. ఆలయానికి వచ్చే భక్తులకు త్రాగునీటి, మరుగుదొడ్ల నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు. మహిళ భక్తులకు బట్టలు మార్చుకోవడానికి శాశ్వత షెడ్ నిర్మాణం చేయాలని అధికారులను ఆదేశించారు. మండలానికి సంబంధించిన సాగు నీటికి విషయంలో కూడా రైతులకు ఎక్కడ ఇబ్బందులు కలగకుండా చూడాలని,ఒక ప్రాంతంలో ప్రాజెక్టు ను ఏర్పాటు చేస్తే ఆ ప్రాంత అభివృద్ధికి సి.ఎస్.ఆర్.నిధులను వినియోగించడం జరుగుతుందని,గత ప్రభుత్వ పాలకులు వాటిని పట్టించుకోలేదని,గత ప్రభుత్వంలో దాదాపు 20వేల కోట్ల రూపాయలతో కాళేశ్వరం లింక్ 2 నిర్మాణం ద్వారా ఇక్కడి నీటినీ సిద్దిపేటకి తరలించడం జరిగిందని,మెగా కంపెనీ యాజమాన్యానికి మేము ఒక్కటే సూచిస్తున్నామని ఈ ప్రాంతానికి సంబంధించి ప్రతి రూపాయిని ఇక్కడి అభివృద్ధికే వినియోగించాలని విప్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షులు గొల్ల తిరుపతి, ఎండపల్లి సహకార సంఘం అధ్యక్షులు గూడ రాంరెడ్డి మాజీ అధ్యక్షులు మద్దుల గోపాల్ రెడ్డి, సహకార సంఘం జిల్లా మాజీ డైరెక్టర్ పొనుగోటి రామ్మోహన్ రావు, వెల్గటూర్ యువత కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి రమేష్, కాంగ్రెస్ జిల్లా యువత జనరల్ సెక్రెటరీ గండ్ర శ్రీకాంత్ రావు, మాజీ సర్పంచు మెరుగు మురళి గౌడ్, కొంగల జగదీశ్వర్ రెడ్డి, గుండాటి సందీప్ రెడ్డి, అధికారులు తహసీల్దార్ రాంపల్లి శేఖర్, ఎం.పీ.డీ.వో పత్తి రవీందర్, ఇరిగేషన్ శాఖ ఇంజనీర్లు మేఘ కంపెనీ సిబ్బంది, ఎం.పీ.ఓ జక్కుల శ్రీనివాస్, ఆలయ అధికారి కాంతారెడ్డి, జూనియర్ అసిస్టెంట్ రాజయ్య, ఆలయ అర్చకులు సంజు శర్మ, నాగరాజ్ శర్మ, అన్వేష్ శర్మ, కార్తీక్ శర్మ అసిస్టెంట్ కమిషనర్ నాయిని సుప్రియతో యువకాంతారెడ్డి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు స్వామివారి శేష వస్త్రం అందించారు. అర్చకులు తీర్థప్రసాద వితరణ చేసి ఆశ్వీరదించారు. నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తుంది

- కాంగ్రెస్ పార్టీ చిట్యాల మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి



**చిట్యాల, జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** చిట్యాల మండల కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు టీ పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ అదేశానుసారం రాష్ట్ర ప్రభుత్వం జనవరి 26వ తేదీ నుంచి రాష్ట్రంలో అమలు చేయబోతున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కార్యక్రమాలకు సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి ఆధ్వర్యంలో చిట్యాల అంబేద్కర్ విగ్రహం దగ్గర బాణసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి మాట్లాడుతూ గత పదేళ్ళలో బీఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్ల అప్పులు చేసి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సిగ్గు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకి ఇచ్చిన హామీలను అమలు చేస్తుంటే కక్షపూరిత ధోరణితో ఈరోజు రాష్ట్రంలో అ పార్టీ జిల్లా, మండల కేంద్రంలో ధర్నాలు చేయడం సిగ్గు చేటు అని, గత బీఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులను ఏనాడు పట్టించుకోకుండా , ప్రజా క్షేత్రంలో ఓటమి చెందిన కూడా ఇంకా బుద్ధి రాలేదు అని. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులలో సైతం కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నిలబెట్టుకుంటూ రైతులకు భరోసా కల్పిస్తు ప్రజలను, రైతులను కాంగ్రెస్ కేడర్ కు మేలు చేసే దిశగా ఈ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి , మండల ప్రధాన కార్యదర్శిలు గడ్డం కొమురయ్య, గుండేపురెడ్డి రవీందర్ రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్,ఓబిసి మండల అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్, చిట్యాల టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్ గౌడ్,ఎస్టీ సెల్ మండల నాయకులు పర్లపల్లి కుమార్, జూకల్ గ్రామ శాఖ అధ్యక్షులు నరేందర్, యూత్ నాయకులు కిరణ్, నాగరాజు,శివ, చిరంజీవి, రాకేష్,సరిగమల సాది,పుల్ల సమ్మయ్య , మండల నాయకులు పాల్గొన్నారు.

## కేసీఆర్ రైతు బంధువు-రేవంత్ రాబంధు రైతులకు కాంగ్రెస్ తీరని ద్రోహం-కాంగ్రెస్ అంటేనే మోసం

- రైతు భరోసాతో కాంగ్రెస్ నైజాం మరోమారు రుజువైంది-15 వేలు చెప్పి 12 వేలు ఇస్తామంటున్నారు
- రైతులను దగా చేసిన రేవంత్ రెడ్డి-కాంగ్రెస్ నాయకులు ముక్కు నేలకు రాయాలి
- మాట తప్పిన రాహుల్,రేవంత్ తో సహా అందరు తెలంగాణ రైతులకు క్షమాపణ చెప్పాలి
- హామీలన్నీ బూటకమే-బాధ్యత లేని మంత్రులు చెప్పేవన్నీ కాకి లెక్కలే
- మేము 10 వేలు ఇస్తే బిచ్చం అన్నారు-రాహుల్ తెలంగాణ వచ్చే దమ్ముందా
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై దుష్ప్రచారం చేస్తున్నారు-రెవెన్యూ మిగులు రాష్ట్రంతో అప్పగించాం
- రైతు బంధు క్యాబినేట్ నిర్ణయం పై మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**కరీంనగర్ టౌన్, జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** నేడు కరీంనగర్ లో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు కరీంనగర్ శాసనసభ్యులు గంగుల కమలాకర్ ఆదేశానుసారం బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్ ఆధ్వర్యంలో రైతులకు ఇస్తా అనే ఎగ్గొట్టిన రైతు భరోసా వెంటనే ఇవ్వాలని రైతు బంధు బకాయిలతో సహా ఎకరానికి 15 వేలు ఇచ్చే వరకు వదలమనీ. డిమాండ్ చేస్తూ తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ రావు, మేయర్ సునీల్ రావు, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, కొత్తపల్లి మున్సిపల్ చైర్మన్ రుద్రరాజు, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రెడ్డవేణి మధు, బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్లు, కో ఆప్షన్ మెంబర్లు, కొత్తపల్లి మున్సిపల్ కౌన్సిలర్లు, కరీంనగర్ రూరల్ మండల్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు పెండ్యాల శ్యాంసుందర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి, నగర బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు షౌకత్, ప్రధాన కార్యదర్శి వాజిద్, బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ యూత్ కార్యదర్శి గంగాధర చందు, బిఆర్ఎస్ పార్టీ కరీంనగర్ నియోజకవర్గ మైనార్టీ యూత్ అధ్యక్షులు నవాజ్, బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు బిఆర్ఎస్ పార్టీ డివిజన్ ఇన్చార్జులు,బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కడియం శ్రీహరికి భారీ బైక్ ర్యాలీతో స్వాగతం పలికిన సద్దాం హుస్సేన్, నేతలు

- పలు అభివృద్ధి నిర్మాణ పనులకు పనులను శంకుస్థాపన చేసిన మాజీ ఉప ముఖ్యమంత్రి, ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ మాజీ ఉప ముఖ్య మంత్రి, స్టేషన్ ఘనపూర్ కడియం శ్రీహరి పలు అభివృద్ధి కార్యక్రమాలకు విచ్చేయగా వేలేరు మండల మాజీ ఉప సర్పంచ్ సద్దాం హుస్సేన్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వేలేరు మండలం, మల్లికుదుర్ల గ్రామము నందు గ్రామ పంచాయతీ భవనము, సి.సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అదేవిధంగా వేలేరు మండలం, మద్దెలగూడెం గ్రామము నందు అంగన్వాడి భావన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. చిల్పూరు మండలం, కొండాపూర్ గ్రామము నందు గల సమ్మక్క సారలమ్మ గద్దె దగ్గర మినీ లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ ద్వారా నీటి ఎత్తి పోతల పథకం పనులు ప్రారంభించారు. అలాగే వేలేరు మండల కేంద్రంలో సి.సి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు.

### కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

రైతు వేదిక నందు వేలేరు మండలాలకు చెందిన గ్రామాల కళ్యాణ లక్ష్మి, షాది ముభారక్, సి.యం.ఆర్.ఎఫ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ మల్కిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి కీర్తి వెంకటేశ్వర్లు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గంగుల రణధీర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాజ మల్లయ్య, అక్కల శంకర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు జోడుముంతల సంపత్, అమర్సింగ్, అక్కల ప్రశాంత్,బైరి అనిల్, ఇట్టబోయిన భరత్, జెట్టి అరవింద్,కొలిపాక వెంకటేష్, గుండెల్లి అనిల్, ఆరిఫ్,లింగయ్య, రమేష్, సాంబరాజు, అరవింద్, ప్రసాద్, ప్రశాంత్, స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మండలంలోని అన్ని గ్రామల శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్లో పాల్గొన్న పాలకుర్తి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి



**తొర్రూర్ ప్రతినిధి, జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో హనుమకొండ, వరంగల్ జిల్లాలకు సంబంధించి గృహ నిర్మాణ శాఖ పై ఆ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమీక్ష సమావేశానికి మంత్రి కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, ఎంపీ శ్రీమతి కడియం కావ్య ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, రేవూరి ప్రకాష్ రెడ్డి, దొంతి మాధవరెడ్డి, శ్రీ కే ఆర్ నాగరాజు తో కలిసి పాల్గొన్న పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్వినీ రెడ్డి గారు.ఈ కార్యక్రమంలో వరంగల్ మేయర్ శ్రీమతి గుండు సుధారాణి , రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ శ్రీ సిరిసిల్ల రాజయ్య , వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీమతి ఎర్రబెల్లి స్వర్ణ , మరియు జిల్లా కలెక్టర్ లు శ్రీమతి పి.ప్రావీణ్య , శ్రీమతి సత్యశారద అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో హర్షిత్‌కు బంగారు పథకం

• అభినందించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రిన్సిపాల్ మునుగోటి రవి



**ఖమ్మం, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి) :** రాష్ట్ర స్థాయి కరాటే పోటీలలో బంగారు పథకం సాధించిన శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో విద్యార్థి జీ హర్షిత్ ను ప్రిన్సిపాల్ మునుగోటి రవి అభినందించారు. ఖమ్మం షాదీఖానా ఫంక్షన్ హాల్ లో ఈ నెల 5న ఆదివారం రాష్ట్ర స్థాయి కరాటే పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో ఉమ్మడి పది జిల్లాల నుండి వెయ్యి మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీ చైతన్య టెక్నో స్కూల్ ఆర్జెసి బ్రాంచ్ లో మూడో తరగతి చదువుతున్న విద్యార్థి జీ హర్షిత్ అండర్ 14 కటావిభాగంలో పాల్గొని అత్యుత్తమ ప్రదర్శన కనపరిచి బంగారు పతకాన్ని సాధించారు. ఈ సందర్భంగా సోమవారం ఏర్పాటుచేసిన అభినందన సభలో ఆ పాఠశాల ప్రిన్సిపాల్ మునుగోటి రవి మాట్లాడుతూ... పాఠశాల విద్యార్థుల యొక్క సర్వతోముఖాభివృద్ధికి కృషి చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ శ్రీహర్ష రాజు మాట్లాడుతూ... నేటి బాలబాలికలందరు ఆత్మ రక్షణకే కాదు మంచి ఆరోగ్యానికి కూడా కరాటే నేర్చుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా హర్షిత్ తల్లిదండ్రులు మాధురి, సైదులు, కరాటే మాస్టర్ ఆరిఫ్ ని పాఠశాల ప్రిన్సిపాల్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్, డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య, డీజీఎం చేతన మధుర, కో-ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రైమరీ కో-ఆర్డినేటర్ పార్వతి, ప్రీ ప్రైమరీ కో-ఆర్డినేటర్ గౌతమి, ప్రైమరీ ఇన్చార్జి మనీ, స్వాతి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొని బాలుడిని అభినందించారు.

# ఎంజేఏ అధ్యక్షులుగా నారమళ్ళ విజయ్ కుమార్...




**కరీంనగర్,జనవరి 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్థానిక కరీంనగర్ లోని, ఫిల్మ్ భవన్లో (ఎం జె ఏ) మాల జర్నలిస్ట్ అసోసియేషన్, ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది, ఇట్టి సమావేశానికి ఉమ్మడి కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాల నుండి అధిక సంఖ్యలో మాల పాత్రికేయులు పాల్గొన్నారు, ఇట్టి సమావేశంలో విజయ్ కుమార్ నీ ఎం జె ఏ అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, అనంతరం విజయ్ మాట్లాడుతూ మాల జర్నలిస్టుల ఐక్యతే ఎం జె ఏ లక్ష్యం అని, ప్రభుత్వం మాల జర్నలిస్టుల కోసం కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, మాల జర్నలిస్టులకి భృతి ఇవ్వాలని, ఎలాంటి వేతనాలు లేకుండా ప్రజా సమస్యల్ని, ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చేరవేస్తున్న మాల జర్నలిస్టులకు డబుల్ బెడ్ రూమ్స్ ఇవ్వాలని, ఎలాంటి నిబంధన లేకుండా, మాల జర్నలిస్టులకి రుణాలు ఇవ్వాలని, ఆరోగ్య భద్రత, ఉచిత విద్య వైద్యు, జర్నలిస్టుల పిల్లలకి ప్రైవేట్ విద్యాసంస్థల్లో ఉచిత విద్య అందేలా చూడాలని, విజయ్ అన్నారు, అనంతరం అడహాక్ కమిటీని ప్రకటించారు, ఉపాధ్యక్షులుగా జంగిలి రాజు, కైత శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా భాస్కర్, కార్యదర్శిగా జల్లు అరవింద్, కార్యనిర్వాహక సభ్యులుగా, సుమన్ నవీన్ శంకర్ శాంతి కుమార్ అరుణ్ కుమార్ శ్రీనివాస్ తడెం రాజ్ ప్రకాష్ ని సభ్యులు ఎన్నుకోవడం జరిగినది.

# కురవి వీరభద్ర స్వామి దేవాలయ కిరాయి స్థలాల వేలం పాటలు

• ఆలయ ఈవో సత్యనారాయణ



**కురవి, జనవరి06(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల కేంద్రంలోని శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి వారికి భక్తులు సమర్పించే తలనీలాలు పాటలు ఈవో సత్యనారాయణ ఆధ్వర్యంలో తలనీలాలు, టెంపుల్ కిరాయి స్థలాలు వేలం పాట వేయడం జరిగింది.తలనీలాలు పాట ఒక సంవత్సరం కాలము సీలు టెండర్ ఈ ఈపోక్సర్ మెంట్ బహిరంగ వేళము నిర్వహించగా మూడవ పర్యాయాల్లో గత సంవత్సరం పాట 25 లక్షల 2000 రూపాయలు ఉండగా ఈసారి 31, 50వేల రూపాయలు హైదరాబాద్ కు చెందిన ఈ.నవీన్ వేలం పాటను దక్కించుకున్నారు. అదేవిధంగా దేవాలయ తూర్పు రాజగోపురం ముందు ఖాళీ స్థలం పూజా సామాగ్రి అమ్ముకొనుట గత సంవత్సరం ఒక లక్ష 31 వేల 600 రూపాయలు ఉండగా ఈసారి మూడుసార్ల పాట రూ.85 వేల రూపాయలు నిలిగొండ రాజు వేలం పాట పాడి దక్కించుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ కొర్ని రవీందర్ రెడ్డి,ధర్మకర్తలు బాలగాని శ్రీనివాస్,చిన్నం గణేష్,బిక్షపతి,శ్రీమతి రజిత,జనార్దన్ రెడ్డి, సత్యనారాయణ పాల్గొన్నారు.పర్యవేక్షణ అధికారి ఆర్. సుమత, కార్యనిర్వాదిగా పాల్గొనడం జరిగింది.

# నూతన పాలకవర్గ సభ్యులను సన్మానించిన ఎమ్మెల్యే జారె



**అశ్వారావుపేట, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** వినాయకపురం: భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,అశ్వారావుపేట మండలం, వినాయకపురం చిలకలగండి ముత్యాలమ్మ అమ్మవారి దేవస్థానం ఆవరణంలో అమ్మవారి ఆలయకమిటీ నూతన చైర్మన్ గా ఎన్నికైన నరాల శ్రీను .మరియు నూతన పాలకవర్గాన్ని ఎమ్మెల్యేజారె ఆదినారాయణ . ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి విశేషంగా కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు సూచించారు. అనంతరం దేవాలయ చైర్మన్ నరాల శ్రీను అమ్మాయి అబ్బాయి నూతన వస్త్రాలంకరణ వేడుకలో పాల్గొని చిన్నారులను దీవించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్, తుమ్మరాంబాబు, జూపల్లి ప్రమోదు, ఆకుల శ్రీను, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా ఎడ్ల సమ్మయ్య మాదిగ




**హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ (ఎమ్మార్పీఎస్. టి) వ్యవస్థాపక అధ్యక్షుడు చిట్టుపాక ప్రభాకర్ మాదిగ ఆదేశాల మేరకు మాదిగ జాతి ఎస్సీ వర్గీకరణ లక్ష్యంగా, బలోపేతానికి సోమవారం రాష్ట్ర అధ్యక్షులు బొక్కల వెంకట స్వామి మాదిగ హనుమకొండ జులైవాడ ప్రాంతానికి చెందిన ఎడ్ల సమ్మయ్య మాదిగ ని హనుమకొండ జిల్లా అధ్యక్షులుగా నియమిస్తూ నియామకపత్రం అందజేశారు. అనంతరం వెంకటస్వామి మాదిగ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆలస్యం చేయకుండా ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలని, మాదిగ రాజకీయ పోరాట సమితి తెలంగాణ రాష్ట్రం (ఎమ్మార్పీఎస్. టి) డిమాండ్ చేశారు. తన నియమాకానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి జిల్లా నాయకత్వానికి ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జేరిపోతులవిల్సన్ మాదిగ, ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జి చిరంజీవి మాదిగ, , శ్రీను హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు బిక్షపతి మాదిగ, ములుగు జిల్లా మైనార్టీ విభాగ నాయకులు రాజ సాహెబ్ ,ఎడ్ల మొగిలి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జారె

• నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలు ప్రారంభం




**దమ్మపేట, జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,దమ్మపేట మండలంలో మారప్పగూడెం, ఆర్లపెంట గ్రామపంచాయతీలకు నూతనంగా ఎం ఎన్ ఆర్ ఈ జి ఎస్, నిధులు 20 లక్షల వ్యయంతో నిర్మించిన పంచాయతీ కార్యాలయాలను ఎమ్మెల్యే జారె ఆదినారాయణ. చేతులమీదుగా ప్రారంభోత్సవం చేశారు.దమ్మపేట అర్బన్ కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణం, నాగుపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నూతనంగా నిర్మించే అంగన్వాడీ భవనాలకు భూమిపూజ చేసి పనులు ప్రారంభించారు.లింగాలపల్లి తొట్టిపంపు గ్రామాలలో నూతనంగా మంజూరైన సీసీ రోడ్లు కల్వర్టుల నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు.లింగాలపల్లి ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు.అనంతరం ఆర్లపెంట గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇస్తున్నాముఇందిరమ్మ ఇండ్ల ఎంపిక నిష్పక్షపాతంగా పారదర్శకంగా జరగాలి గ్రామస్తుల ఇష్టపూర్వకంగ వారి సమక్షంలోనే లబ్ధిదారులను ఎంపిక చేస్తాంఇందిరమ్మ ఇండ్లు మొదటి విడతలో రానివారు అసంతృప్తి చెందవద్దు రాబోయే నాలుగు సంవత్సరాలలో అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించటమే కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమైన లక్ష్యం అని అన్నారు.రైతు భరోసా ద్వారా సంవత్సరానికి ఒక ఎకరానికి 12 వేల రూపాయలు ఇవ్వాలని ఇటీవల క్యాబినెట్ నిర్ణయించింది దీని ప్రకారంగా ఈనెల ఆఖరి నుంచి ప్రతి ఒక్కరికి రైతుకు భరోసా ఇవ్వబోతున్నాంభూమిలేని వారికి కూడా చేయూతనివ్వాలనే ఉద్దేశంతో ఒక్కొక్క కుటుంబానికి 12 వేలు త్వరలో ఇవ్వబోతున్నాంధరణిలో జరిగిన తప్పులు సరి చేసేందుకు భూభారతి రెవెన్యూ చట్టాన్ని తీసుకొచ్చాం ఇకమీదట భూముల విషయంలో అవకతవకలు జరిగే అవకాశం లేదు పట్టాలు ఉండి భూమిలేని వారికి భూభారతి ఓ వరం ఈ చట్టం ద్వారా వారికి న్యాయం జరుగుతుంది. అధునాతన టెక్నాలజీతో సర్వే చేసి పంట పండే భూములకు రైతు భరోసా ఇస్తాం దొడ్డి దారిన రైతు భరోసా పొందటానికి అవకాశం ఉండదు, నిజమైన రైతులకు కాంగ్రెస్ ఎల్లప్పుడూ అండగా ఉంటుంది.అనారోగ్యంతో ఇబ్బంది పడే పేదలకు ఉచితంగా ట్రీట్మెంట్ చేపించడానికి 30 లక్షల వరకు ఎల్ఓసి రూపంలో ఇచ్చే అధికారం తనకు ఉందన్నారు ఎవరైనా ఇబ్బందుల్లో ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకొస్తే సహాయం చేస్తానన్నారు.అలాగే ప్రయివేట్ ఆసు పత్రులలో ట్రీట్మెంట్ పొందినవారు ఆయా బిల్లులను అందిస్తే ప్రభుత్వం నుంచి సీఎం ఆర్ ఎఫ్ ద్వారా డబ్బులు ఇప్పిస్తానన్నారు.మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ం

# ప్రతిభావంతుల వెలికితీసేందుకు క్రీడలు దోహదం చేస్తాయి

• సీఎం కప్ టోర్నమెంట్ విజేతలను అభినందించిన జిల్లా కలెక్టర్. బి సత్య ప్రసాద్

**జగిత్యాల, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల్లో ఉన్న ప్రతిభను వెలికితీసేందుకే సీఎం కప్-2024 టోర్నమెంట్ నిర్వహించిన్నట్లు ఆయన అన్నారు. జగిత్యాల జిల్లాలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ అథారిటీ వారు నిర్వహించిన టోర్నమెంట్ లో వివిధ క్రీడాంశాల్లో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో విజేతలుగా నిలిచిన పలువురు విద్యార్థిని విద్యార్థులకు ఈరోజు జగిత్యాల కలెక్టర్ బి సత్య ప్రసాద్ ప్రజావాణి ఆడిటోరియంలో విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు వివిధ క్రీడల్లో కూడా పాలు పంచుకొని శారీరక మానసిక దృఢత్వాన్ని పెంపొందించుకోవాలని వారు అన్నారు. శారీరక దృఢత్వం వల్ల మానసిక స్థైర్యం పెంపొందుతుంది అని హితవు పలికారు. అనంతరం జగిత్యాల జిల్లా మల్యాల మండలం తాటిపెల్లి టీ జీ ఆర్ ఎస్ జే సీ గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న జగిత్యాల కు చెందిన కోలాపురి తేజస్విని 44 కేజీల బాక్సింగ్ పోటీలలో బాలికల విభాగంలో రాష్ట్రస్థాయి ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్న సందర్భంగా విజేత ను కలెక్టర్ బి సత్య ప్రసాద్, అదనపు కలెక్టర్ బి ఎస్ లత ప్రశంసించారు. బాలుర బాక్సింగ్ పోటీల్లో రాష్ట్ర స్థాయిలో జగిత్యాల పురాతన పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి వి.అఖిల్ రాష్ట్ర స్థాయిలో తృతీయ స్థానం, అలాగే కళాశాల విద్యార్థుల విభాగం లో జగిత్యాల కు చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థి జే బాలాజీ బాక్సింగ్ లో తృతీయ స్థానంలో నిలిచారు. ఇందులో గురుకుల పాఠశాల ప్రధానోపాధ్యాయులు మానస, పీటీ మధులిక, కేసులో ఇండియా బాక్సింగ్ కోచ్ ఎన్ నవీన్ పాల్గొన్నారు. యోగ పోటీలో, జగిత్యాల పట్టణానికి చెందిన కేజీఆర్ హై స్కూల్లో ఏడవ తరగతి విద్యార్థి ఎల్ సాయి ప్రణయ్ యోగ పోటీలలో రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానంలో నిలిచారు. ఇందులో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అడ్లగట్ల సనత్ కుమార్, యోగ మాస్టర్ అధ్యాపక బృందం పాల్గొన్నారు.




# ఐ.టి.డి.ఏ టీచర్స్‌ను వెంటనే రెగ్యులర్ చెయ్యాలి

- టిజిఏటిఎఫ్ (మహబూబాబాద్)



**మహబూబాబాద్,జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** టి.జి ఏటిఎఫ్ ఆధ్వర్యంలో డిడిఓని కలసి ఐ.టి.డి.ఏ ఉపాధ్యాయుల రెగ్యులరైజషన్ వెంటనే చేయాలనీ,గత 30 సంవత్సరంల నుండి పెండింగ్ లొ ఉన్న వాటిని వారం రోజులలొ కంప్లిట్ చేయాలనీ కోరడం జరిగింది. డిడిఓ సానుకూలంగా స్పందించి ముగ్గురు సినియర్ ఉపాధ్యాయులను నియమించి సమస్య పరిస్కారం చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు సిద్దబోయిన బిక్షం, ప్రధాన కార్యదర్శి కల్తీ భాస్కర్ రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన కార్యదర్శి చాపల రమేష్ , జిల్లా కార్యదర్శి చుంచు రవీందర్, వాసం కృష్ణ ,సమ్మయ్య, బయ్యారం అధ్యక్షులు గీతపల్లి కృష్ణ, ప్రధాన కార్య దర్శి వట్టం వెంకటనారాయణ , గూడూరు అధ్యక్షులు పులసం వెంకటేశ్వర్లు,గంగారం అధ్యక్షులు చుంచు మహేందర్ ఉన్నారు.

# కేటిఆర్ చేస్తున్న అసత్య ఆరోపణలను ఇక సహించబోం

- రేవంత్ రెడ్డి పాలన రామరాజ్యాన్ని తలపిస్తుంది:సుడా చైర్మన్ నరేందర్ రెడ్డి..



**కరీంనగర్, జనవరి 06 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వ వాటా ముప్పైకోట్లు ఇవ్వడం వల్లనే ఆగిపోయిన స్మార్ట్ సిటీ పనులు నడుస్తున్నాయిమానేర్ రివర్ ఫ్రంట్ పనులు కొనసాగుట కొరకు కాంట్రాక్టర్ ఒప్పందం చేసుకున్నాడుగత ప్రభుత్వ అనాలోచిత నిర్ణయాల వల్లనే కేబుల్ బ్రిడ్జి మీద డైనమిక్ లైట్లు వెలగడం లేదు.రూపాయి నిధులు తేని బండి సంజయ్ కుమార్ కు రైతు భరోసా పై భరోసా లేదట సుడా ద్వారా అభివృద్ధి పనులు విస్తృతంగా చేపడుతున్నాం.సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తెలిపినారు.

# బొడ్డు నాగేశ్వరరావుకు గాన కోకిల అవార్డు

**ఖమ్మం, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** రచన గాయకుడు ఉద్యమ కళాకారుడు బొడ్డు నాగేశ్వరరావు కు గాన కోకిల అవార్డు లభించింది. కడు భీవరికంతో పుట్టి రెక్కాడితే డొక్కాడని నాగేశ్వరరావు ముదిగొండ మండలం మేడేపల్లి గ్రామనికి చెందినవాడు. తను నమ్ముకున్న గాళానే కన్నతల్లిగా భావించి " పాటకే ప్రాణంగా ఆటనే ఆయువు గా పెట్టుకొని బ్రతుకుతున్న బొడ్డు నాగేశ్వరరావుకు ఫీపుల్స్ మూమెంట్స్ సంస్థ అధ్యర్యంలో ప్రతి యేటా సామాజిక కళారంగాలలో విశిష్ట సేవలు చేసిన వారికి పురస్కారం ఈ ఏడాది బొడ్డు నాగేశ్వరరావుకు వరించింది. ముస్మాబాద్ పట్టణంలో సంస్థ ఆధ్యర్యంలో మాజీ ఎమ్మెల్యే చాడ వెంకట రెడ్డి చేతులు మీదుగా నాగేశ్వరరావు కు ఈ పురస్కారం అందుకునాడు. నాగేశ్వరరావు గత 20 సంవత్సరములగా వివిధ కళారూపాలు, సామాజిక కార్యక్రమాలు ద్వారా తను వ్రాసి పాడిన ఉద్యమ గీతాలు, కరోనా మహ్మమారిపై వ్రాసిన పాటలు ఆకట్టుకున్నాయి. దేశానికి వెన్నుముక అయినా రైతు, జవాన్లపై పాడిన గీతాలు బతుకమ్మ పాటలు, సామాజిక గీతాలకు ఈ అవార్డు లభించింది. నాగేశ్వరరావుకు ఈ అవార్డు లభించడం పట్ల నాతోటి కళా కారులు, స్నేహితులు, ప్రజా పతి నిధులు హర్షం వ్యక్తం చేశారు.



# హెూంగార్డు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించండి

**- మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ రాష్ట్ర అధ్యక్షులు బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం పక్షాన సీఎం రేవంత్ రెడ్డి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అడిషనల్ డీజీపీ ఐజి డిఐజి ఎస్పి లకు విజ్ఞప్తి**

**కరీంనగర్, జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న హెూంగార్డు ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అడిషనల్ డీజీపీ ఐజి డిఐజి సిపి ఎస్పి లకు సోమవారం రోజు సాయంత్రం మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పోలీస్ సోదరులతో సమానంగా విధి నిర్వహణ చేస్తున్న హెూంగార్డు లకు కూడా బదిలీలు చేయండి వారికి తోచిన ప్రాంతంలో వారు కోరుకున్న ప్రాంతానికి బదిలీ చేయండి అనారోగ్యాలకు గురి అవుతున్న హెూంగార్డు సోదర సోదరీలు వారి యొక్క సమస్యలను రాష్ట్రస్థాయి జిల్లా స్థాయి పోలీస్ శాఖ అధికారుల దృష్టికి తీసుకొని వచ్చినచో వారి యొక్క సమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ పోలీస్ అధికారులకు



విజ్ఞప్తి చేశారు ఈ మధ్యకాలంలో తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన కొత్త జోన్ వలన ఒక జిల్లాలో పనిచేస్తున్న హెూంగార్డులకు ఇతర జిల్లాలకు బదిలీలు చేయటం వలన వారు చాలా మానసికంగా కుమిలిపోతున్నారు ఎందుకంటే వారి జీతాలు చాలా తక్కువ కనుక వారు వారి కుటుంబ సభ్యులను తీసుకొని ఆ ప్రాంతంలో వెళ్లి విధి నిర్వహణ చేయటం చాలా ఆర్థిక పరిస్థితులకు ఇబ్బందులకు గురి అవుతున్నారు కనుక వారు కొన్ని సంవత్సరాలు హెూమ్ గార్డ్ గా పనిచేసి పదవి విరమణ పొందిన వారికి అన్ని రకాల ఆర్థికముగా సహాయం చేయవలసిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ హెూం శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అడిషనల్ డీజీపీ ఐజి డిఐజి జిల్లాల పోలీస్ శాఖ అధికారులు అన్ని రకాలుగా సహాయం చేయాలి ఎందుకంటే చాలా చిన్న ఉద్యోగులు వారికి ఎవరికీ కలవాలి ఎవరికీ చెప్పుకోవాలని అర్థము గాక వారు నాకు సంప్రదించగా వారి యొక్క సమస్యలను రాష్ట్రస్థాయి పోలీస్ అధికారుల దృష్టికి ఈ సమస్యలు తీసుకొని వస్తున్నాను కనుక వారికి అన్ని రకాల సహాయ సహకారాలు చేయండి వారు కోరుకున్న ప్రాంతాలకు బదిలీలు చేయండి అనారోగ్యాలకు గురి అయినట్లయితే పోలీస్ శాఖ ద్వారా వారికి అన్ని రకాల ట్రీట్మెంట్ చేసినట్లు ఆదేశాలు కూడా రాష్ట్ర ప్రభుత్వం జారీ చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను ఇప్పటికైనా పోలీస్ శాఖ అధికారులు వారి యొక్క హెూంగార్డుల ఇబ్బందులను మానసికంగా అనారోగ్యాలకు గురి అవుతున్న హెూంగార్డులను మరియు వారు కోరుకుంటున్న ప్రాంతాలకు బదిలీలు చేసి వారికి అన్ని రకాలుగా హెూంగార్డులను ఆదుకోవాల్సిన బాధ్యత రాష్ట్ర పోలీస్ శాఖ అధికారులపై ఉంటుందని నేను మీ అందరిని విజ్ఞప్తి చేస్తున్నాను వారి సమస్యలు పరిష్కరించవలసిన బాధ్యత వారికి అన్ని రకాలుగా ఆదుకోవాల్సిన బాధ్యత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అడిషనల్ డీజీపీ ఐజి డిఐజి సిపి జిల్లా పోలీస్ సుప్రెంటెంట్ పోలీస్ అధికారులకు తెలంగాణ రాష్ట్ర బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.

## హసన్‌పర్తి మండల ప్రజలకు పోలీసుల సూచన






**హసన్‌పర్తి, జనవరి 6(పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల ప్రజలకు హసన్ పర్తి పోలీసులు సూచనలు చేశారు. పక్షులకు వాహన దారులకు మరియు రోడ్డుపై వెళుతున్న ప్రజలకు హాని కలిగించే ప్రభుత్వ నిషేధిత చైనా మాంజాను ఎవరైనా పతంగులు ఎగుర వేయుటకు వినియోగించిన లేదా అట్టి చైనా మాంజాను అమ్మిన అమ్మకపు దారులపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకొనబడును. అట్టి అమ్మకపు దారులు లేదా వినియోగదారుల సమాచారం ఎవరికైనా తెలిసిన పోలీసు వారికి డయల్ 100 ద్వారా లేదా హసన్పర్తి పోలీస్ స్టేషన్ కి 8712685015 87126 85124 ఫోన్ ద్వారా సమాచారం అందించాలని హసన్ పర్తి సి ఐ వి. చేరాలు తెలిపారు.

# స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలి

- **బీసీలను భుజాలకి ఎత్తుకున్న పార్టీ.. భారతీయ జనతా పార్టీ**
- **బిజెపి పరకాల నియోజకవర్గం ఇన్చార్జి డాక్టర్ కాళీ ప్రసాద్**
- **OBC జిల్లా మోర్చా అధ్యక్షులు,పరకాల 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి**

**హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** స్వాతంత్రం వచ్చి 78 ఏళ్లు దాటిన బీసీలు రాజకీయ, ఆర్థిక అభివృద్ధికి నోచుకోకపోవడానికి కాంగ్రెస్ పార్టీ మొదటి ముద్దాయి అని, దశాబ్దాలు దాటిన బీసీలకు జనాభా ధామాషా ప్రకారం బీసీల వాటా, హక్కులు రావటం లేదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో రాష్ట్ర ప్రభుత్వం 42% రిజర్వేషన్ కల్పించి చిత్తశుద్ధి చాటుకోవాలని భారతీయ జనతా పార్టీ పరకాల నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ కాళీ ప్రసాద్ అన్నారు. సోమవారం హనుమకొండ




హంటర్ రోడ్ లోని వేద కాన్ఫరెన్స్ హాల్ లోని బిజెపి కార్యాలయంలో ఓబిసి జిల్లా మోర్చా అధ్యక్షులు,పరకాల 9వ వార్డు కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి అధ్యక్షతన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కాళీ ప్రసాద్ మాట్లాడుతూ..బీసీలకు తాము అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే సమగ్ర కుల గణన చేపట్టి స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం కు బీసీ రిజ ర్వేషన్లు పెంచుతామని స్పష్టమైన హామీ ఇచ్చిందన్నారు. బీసీ డిక్లరే షన్ ప్రభుత్వానికి గుర్తు చేయడా నికి ప్రభుత్వం పైన నిరంతరం ఒత్తిడి పెంచడానికి మా పోరు ఆపేది లేదన్నారు. కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణాచారి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42% అమలు చేసే వరకు మండల కేంద్రాల్లో, జిల్లా కేంద్రాలలో, రాష్ట్ర రాజధానిలో నిరసనలు ముమ్మరం చేసి, రాష్ట్ర ప్రభుత్వం కళ్లు తెరిపిస్తామన్నారు. కామారెడ్డిలో బీసీ డిక్లరేషన్ హామీని వెంటనే అమలు చేయాలన్నారు. ఓబిసి మోర్చా రాష్ట్ర నాయకులు ఎర్రగొల్ల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. అధికారంలోకి వస్తే ఆరు నెలల్లోనే బీసీ డిక్లరేషన్ అమలు చేస్తానని, అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్, ఇచ్చిన హామీని తుంగలో తొక్కిందని విమర్శించారు. ఇప్పటికైనా బీసీల హక్కును, బీసీల వాటను బీసీలకు అందించి, చిత్తశుద్ధి నిరూపించు కోవాలన్నారు. సమావేశంలో బిజెపి, ఓ బి సి రాష్ట్ర, జిల్లా నాయ కులు కత్తుల అనిల్ యాదవ్, ఉప్పు రాజు, బూరా వెంకటేశ్వర్లు, సువర్ణ లత, సులోచన, శోభన్, సురేష్‌లు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత నిబంధనలు తప్పనిసరిగ పాటించాలి: ఎస్సై శ్రావణ్ కుమార్



**చిట్యాల, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని పాలు ప్రాంతాలలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖర్గే ఆదేశాల మేరకు పోలీస్ సిబ్బంది అవగాహన కార్యక్రమం నిర్వహించారు రోడ్డు భద్రత మసోత్సవాలలో సందర్భంగా ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ భద్రత మీ జీవితానికి సురక్ష... ప్రమాదారహిత మార్పుకు అందరం సహకరించాలిదరోడ్డు భద్రత నిబంధనలువాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే కుటుంబానికి ఆసరాగా ఉంటారని, వారి జీవితాలకు భరోసా ఉంటుందని ఎస్సై తెలిపారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న వాహనదారులు మాత్రమే వాహనాలు నడపాలన్నారు. ద్విచక్ర వాహనదారులు విధిగా హెల్మెట్ ధరించాలని, ఎక్కువ శాతం మంది హెల్మెట్ ధరించకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాల్లో విలువైన ప్రాణాలను పోగొట్టుకుంటున్నారన్నారు. కార్లు నడిపే వారు విధిగా సీటు బెల్టు పెట్టుకోవాలని, తాగి ప్రయాణించే రాదు ట్రిపుల్ రైడింగ్ .చిన్న పిల్లలకు వాహనం ఇవ్వకూడదు తప్పకుండా నెంబర్ ప్లేట్ పెట్టుకోవాలని లేదా నెంబర్ లేకుండా ప్రయాణించరాదు వ్యవసాయ కూలీలు ట్రాలీలో సామర్థ్యానికి మించి తీసుకొని వెళ్లకూడదని ఒక వేళ పట్టుబడితే జరిమనలతో పాటు కఠిన చర్యలు తీసుకుంటామని. ప్రతి ఒక్కరు వాహనదారులు తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. హై బీమ్ లైట్లు వాడకూడదు సరిగ్గా కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని తెలిపారు గూడ్స్ వాహనాలు వాటి పరిమితిని మించి అధిక ఎత్తులో సరుకులు తీసుకుని వెళ్లకూడదని ఎస్సై తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ లు సమ్మిరెడ్డి .మధుసూదన్. కానిస్టేబుల్స్ లాల్ సింగ్. లింగన్న. అస్లాం జానీ. నవీన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

# రైతు భరోసాపై మోసం చేసిన కాంగ్రెస్

- **ప్రభుత్వం వైఖరికి నిరసన** • **మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు**
- **మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్** • **మండల అధ్యక్షులు వెంకట నర్సయ్య**



**ఖానాపూరం, జనవరి 06, (పీసీడబ్ల్యూ న్యూస్):** ప్రభుత్వం వైఖరికి నిరసనగా బిఆర్ఎస్ రాష్ట్ర పార్టీ మరియు నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదేశానుసారం ఖానాపూర్ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు,కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో అధికారంలోకి వచ్చింది. రైతులను మోసం చేస్తూ రైతుల ఓట్ల కోసం రైతులకు అనేక హామీలు ఇచ్చి ఒక్క హామీ నెరవేర్చకుండా కాంగ్రెస్ కుట్రచేస్తుంది.రైతు భరోసాను ఎకరాకు 7500 సంవత్సరానికి 15000 చొప్పున ఇస్తామని చెప్పి ఇప్పుడు 12000 ఇస్తామని చెప్పడం రైతులను మోసం చేయడమే రైతు లను, రైతు కూలీలను, కౌలు రైతులకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చి తప్పిం చుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై రైతులు తిరగబడతారు.బోనస్ చెల్లిస్తామని చెప్పి పూర్తిగా చెల్లింపులు చేయలేదు.రైతులకు రుణమాఫీ పూర్తిగా చేస్తామని చెప్పి మోసం చేసింది రైతులకు పూర్తిగా రుణ మాఫీ కాలేదు ఇట్లా అన్ని రకాలుగా మోసం చేస్తూన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరినీ ప్రజల్లో ఎండ గడుతం ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ వేములపల్లి ప్రకాష్ రావు మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట నరసయ్య, సొసైటీ వైస్ చైర్మన్ దేవినేని వేణు కృష్ణ తక్కల్లపల్లి బాబురావు గుగులోతు బాలు నాయక్ ఎస్కే మౌలానా బూస అశోక్, భూక్య వెంకన్న,కోరే సుధాకర్ పసునూరి నరసయ్య బైరెడ్డి జైపాల్ రెడ్డి కర్ర గన్ రెడ్డి ఆబోతు అశోక్ ఎస్కే నాగుల్ మీరా తేజావత్ బాలు నాయక్ బందారపు శ్రీను పైండ్ల యాదగిరి ముప్పిడి పూర్ణచంద్రరావు రాగం సతీష్ ఎస్కే అల్లావుద్దీన్ చీమల సత్యం కోడి సోమలింగం వద్దే రాజశేఖర్ గంగపురం రాజు మణికంఠ సాయి ములుకుంట్ల యాకన్న వివిధ అనుబంధ సంఘాల బాధ్యులు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# మళ్లీ మాస్క్ ధరించండి నిర్లక్ష్యం వద్దు!

- **నమస్కారం ముద్దు - హ్యాండ్‌షేక్ వద్దు..**
- **ఇండియన్ మెడికల్ అసోసియేషన్**



**హైదరాబాద్, జనవరి 6(పిసిడబ్ల్యూ ప్రతినిధి):** హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. నమస్కారం ముద్దు – హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయిం చింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొక రికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది.సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవ కాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు.**మీరు పాటించవలసిన జాగ్రత్తలు...** 1)ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. 2)తరుచుగా సబ్బు లేదా శానిటైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. 3)జన సమూహాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. 4)రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. 5)వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. 6)జలువు, దగ్గు విపరీతంగా ఉంటే.. తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలి.



## ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**కురవి, జనవరి 06(పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ కురవి మండలంలో విస్తృతంగా పర్యటించారు. అయ్యగారిపల్లి గ్రామం, కురవి మండలకేంద్రంలోని జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే క్షేత్రస్థాయిలో పరిశీలించారు, ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వే ను ప్రభుత్వం సూచించిన షెడ్యూల్ ప్రకారం నిర్వహించడం జరుగుతుందని ఎలాంటి పొరపాట్లు లేకుండా డాటా ఎంట్రీ చేయడం జరుగుతుందన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే వివరాలను వెంటవెంటనే ఆన్లైన్లో నమోదు చేసి ప్రభుత్వానికి పంపడం జరుగుతుందని అన్నారు.కలెక్టర్ వెంట కురవి తాహసిల్దార్ సునీల్ రెడ్డి, తదితరులు ఉన్నారు.



# గవర్నర్ జిష్ణు దేవ్ వర్మను ఇంటర్నేషనల్ క్రీడా వేడుకలకు ఆహ్వానించిన చైర్మన్ జంగా రాఘవరెడ్డి





**హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** రాజ్ భవన్ లో గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ను తెలంగాణ ఆయిల్ ఫెడ్ కార్పొరేషన్ చైర్మెన్ జంగా రాఘవ రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఢిల్లీ లో జరగనున్న ఖోఖో వరల్డ్ కప్ 2025 జనవరి 13 నుండి 19 తారీకులో జరిగే ఈ వేడుకలో సుమారు 600 మంది క్రీడాకారులు మొత్తం 24 దేశాల నుండి పాల్గొననున్నారు. ఇందిరా గాంధీ స్టేడియం కాంప్లెక్స్‌లో అట్టహాసంగా జరగానున్న ఈ ఇంటర్నేషనల్ వేడుకలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ని ఆహ్వానించించారు.ఖో ఖో తెలంగాణ సెక్రటరీ కృష్ణ మూర్తి గౌడ్ పాల్గొన్నారు.

# అశోక్ నగర్లో దొంగలు పడ్డారు.. జాగ్రత్త



**ఖానాపూరం, జనవరి 06(పీసీడబ్ల్యూ న్యూస్):** ఖానాపూరం మండలంలో అశోక్ నగర్ గ్రామంలో కల్లెపు వెంకటనారాయణ గౌడ్ సమ్మక్క దంపతులు కొద్ది రోజుల క్రితం పొలం పనుల నిమిత్తం మహబూబాబాద్ కురవి మండలం తిరుమలగిరి ఊరు వెళ్ళగా చుట్టూ ప్రక్కల వారు రమేష్ అనే వ్యక్తి బండి పెడదామని అటు వైపు వెళ్ళగా తలుపులు తీసి ఉండటంతో చూసేసరికి ఎవరూలేయేసరికి ఇంట్లో దొంగలు పడి తలుపులు తీసి ఉండటం తో, చుట్టూ ప్రక్కల వాళ్ళు చూసి వారి వారికీ చెప్పడంతో వారు వచ్చి పోలీస్ లకు సమాచారం ఇవ్వగా దుగ్గొండి సిఐ సాయి రమణ , ఖానాపురం పోలీస్ సింబ్బంది వచ్చి క్లూస్ టీం సహకారంతో పరిశీలించగా బంగారపు రెండు రకాల కమ్మలు, మాటీలు, రింగ్, ముక్కు పుల్లలు, 20 తులాల పట్టీలు 16వేల రూపాయలు పోయినట్లు గుర్తించారు. విచారణ చేసి దొంగలను పట్టుకుంటం అని సీఐ సాయి రమణ తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సింబ్బందిలు పాల్గొన్నారు.

# విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలు కావద్దు

- న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు
- సీనియర్ సివిల్ జడ్జ్ కే వెంకటేశ్




**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి 06(పీసీడబ్ల్యూ న్యూస్):** సీనియర్ సివిల్ జడ్జి,జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ ఆధ్వర్యంలో దుర్శేడు గ్రామంలోని జిల్లా ప్రజా పరిషత్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నందు న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు, విద్యార్థులు విద్యార్థి దశలో ముఖ్యంగా క్రమశిక్షణ అలవర్చుకోవాలని క్రమశిక్షణ ఉంటేనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు, మాదక ద్రవ్యాలను సేవించడం కాని, మాదక ద్రవ్యాలను వినియోగించే వారితో స్నేహం చేయకూడదని మాదక ద్రవ్యాలను వినియోగించిన, కలిగి ఉన్న కఠినమైన చట్టాలు ఉన్నాయని కఠిన శిక్షలకు గురి కావాల్సి ఉంటుంది అని తెలియజేశారు.విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరించాలని చెడు వ్యసనాలకు పాల్పడవద్దని గురువుల పట్ల వినయంగా వ్యవహరించాలని కోరారు పాఠశాల ఒక దేవాలయం లాంటిదని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై కూడా ఉందని తెలియజేశారు. తమ పిల్లల యొక్క నడవడికను తల్లిదండ్రులు గమనించాలని హాజరైన తల్లిదండ్రులకు సూచించారు. ఎలాంటి న్యాయపరమైన లేదా న్యాయ సేవ అవసరమైన సంప్రదించవలసిందిగా పాఠశాల సిబ్బందిని ఆదేశించారు. న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కే వెంకటేష్ తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తణుకు మహేష్, రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ లక్ష్మారెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# తొర్రూరు సిఐని కస్టడీలోకి తీసుకున్న ఏసీబీ అధికారులు

- తొర్రూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో ప్రెస్ మీట్ ద్వారా వివరాలను వెల్లడించిన ఏసీబీ అధికారి సాంబయ్య
- బాధితుడు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్న అధికారులు
- తొర్రూర్ నుండి సీఐ జగదీష్‌ను వరంగల్‌కు కారులో తరలిస్తున్న దృశ్యం








**తొరూర్ ప్రతినిధి,జనవరి 6(పిసిడబ్ల్యు న్యూస్):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ పోలీస్ స్టేషన్ సీఐ జగదీష్ ను వరంగల్ ఏసీబీ అధికారులు పిడిఎస్ రైస్ విషయంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం కస్టడీలోకి తీసుకున్నామని వరంగల్ ఏసీబీ అధికారి సాంబయ్య తోరూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో పత్రికా విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేసి వివరాలను వెల్లడించారు. అక్టోబర్ 2, 2024 సంవత్సరంలో దంతాలపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పిడిఎస్ రైసు లారీలో తరలిస్తుండగా దంతాలపల్లి పోలీసులు లారీని పట్టుకున్నారని అన్నారు. పట్టుబడిన లారీపై ఎఫ్ ఐ ఆర్ బుక్ చేయడం జరిగింది అని పేర్కొన్నారు. పిడిఎస్ రైస్ లారీ విషయంలో కిరణ్ కుమార్ అనే అతనిని సీఐ జగదీష్ 5 లక్షల రూపాయలు డిమాండ్ చేశారని 2 లక్షల రూపాయలు 3 తేదీ అక్టోబర్ న సిఐ కిఇవ్వటం జరిగిందని అన్నారు. మిగతా డబ్బుల విషయంలో కిరణ్ కుమార్ ను ఒత్తిడి చేయగా సిఐ కి డబ్బులు ఇవ్వడం ఇష్టం లేక ఏసీబీ ని ఆశ్రయించడం జరిగిందని పేర్కొన్నారు. కిరణ్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏసీబీ అధికారులు సోమవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తొరూర్ పోలీస్ స్టేషన్ రావటం జరిగిందని సిఐని విచారించిన అనంతరం ఆడియోలను పరిశీలించి ఉన్నతాధికారులకు విషయాలను వెల్లడించామని అన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకే సిఐ జగదీష్ ని కస్టడీ కి తీసుకున్నట్లు తెలిపారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులు కాగా ఐదుగురు ఖమ్మం జిల్లాకు చెందినవారు. ఒకరు ఆసిఫాబాద్ జిల్లా రిబ్బన కు చెందిన వారు ఉన్నారని అన్నారు. సిఐ జగదీష్ కొత్తగూడెం చెందినవారు కాగా ఏకకాలంలో వారి ఇంటిలో సోదాలు నిర్వహించగా కొన్ని డాక్యుమెంట్లు దొరికాయని పేర్కొన్నారు. సిఐ తను చేసిన నేరాన్ని ఒప్పుకున్నాడని అన్నారు. మంగళవారం ఏసీబీ కోర్టులో హాజరు పరిచేందుకు తొర్రూర్ నుండి వరంగల్‌కు కారులో తరలిస్తున్నామని వెల్లడించారు. ఏసుదాసు,ఎల్ రాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వంపై నెక్కొండ మండల కేంద్రంలో నిరసన

- నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి



**నర్సంపేట, జనవరి 06,(పీసీడబ్ల్యూ న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన ద్రోహాన్ని ఎండగడుతూ బిఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్త రైతు నిరసనలో భాగంగా నెక్కొండ మండల కేంద్రంలో పాల్గొన్నా నర్సంపేట నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.ఈ సందర్భంగా మాట్లాడుతూ పండగల ఉండే వ్యవసాయాన్ని కష్టంలోకి నెడుతూ రైతులకు ఆశ చూపుతూ ఆర్థికంగా దెబ్బతీయడానికి కుట్ర చేస్తున్నది కాంగ్రెస్ ప్రభుత్వం. మే 6 2022 సంవత్సరం నాడు రైతు డిక్లరేషన్ పేరుమీద రాహుల్ గాంధీ ని సోనియా గాంధీ ని మరియు ప్రియాంక గాంధీ ని ఈనాటి ముఖ్యమంత్రి హోదాలో ఉన్న ఆనాటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి వరంగల్లోని ఆర్ట్స్ కాలేజీ మైదానంలో రైతు డిక్లరేషన్ పెట్టి రైతులకు ప్రతి ఎకరాకు రెండు పంటలకు గాను 15 వేల రూపాయలు సంవత్సరానికి ఇస్తానని చెప్పి ఓట్లు వేయించుకొని గద్దెనెక్కి నేడు సంవత్సరానికి 12,000 రూపాయలు మాత్రమే ఇస్తానని రైతులను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఈ మోసాన్ని బిఆర్ఎస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తూ నేడు రైతు నిరసన కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. తెలంగాణ ఉపముఖ్యమంత్రి వర్యులు వరంగల్ కి వస్తే ఈ విషయమై నేను వారిని అడగాలని హనుమకొండ జిల్లాలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ పెట్టడం జరిగింది.ఈ విషయం పై మాట్లాడిన వెంటనే వందల మంది పోలీసులతో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని చుట్టుముట్టి మమ్మల్ని నిర్బంధించడం జరిగింది. తీసుకుంటే పదివేలు కాంగ్రెస్ ప్రభుత్వం వస్తే 15000 ఇస్తానని ఓట్లు వేయించుకొని గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.నర్సంపేట నియోజకవర్గం లో ఎమ్మెల్యేగా గెలిచిన వారు కాంగ్రెస్ వస్తేనే మార్పు వస్తుంది కాంగ్రెస్ వస్తేనే రైతు బంధు 15000 వస్తుందని చెప్పి గద్దెనెక్కి ఇప్పుడు రైతులకు కనబడకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. ఉపాధి హామీ గైడ్లైన్స్ ద్వారా ఐదు ఎకరాల వరకు భూమి ఉన్న ప్రతి రైతుకు జాబ్ కార్డును ఇష్యూ చేసింది కేంద్ర ప్రభుత్వం.జాబ్ కార్డు ఉన్న ప్రతి ఒక్క రైతుకు 12 వేల రూపాయలు సంవత్సరానికి ఇవ్వాలి అదే విధంగా ఎలక్షన్స్ ముందు ఒప్పుకున్న ప్రకారం రైతు భరోసా 15 వేల రూపాయలు రెండు పంటలగాను ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాము. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఇవ్వకపోతే ప్రజాప్రతినిధులందరూ హైదరాబాద్ కె పరిమితం కావలసి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ అన్ని మండలాల బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి అమిత్ షా గారి పార్లమెంట్ సభ్యత్వాన్ని రద్దు చేయాలి కేంద్ర హోం శాఖ మంత్రిగా బర్తరఫ్ చేయాలి

- మాల మహానాడు నాయకులు డిమాండ్



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** తిమ్మాపూర్ కేంద్రం హోం శాఖ మాత్యులు అమిత్ షా గారు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి పై పార్లమెంటులో చేసినఅనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మాల సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో చలో బీజేపీ కార్యాలయ ముట్టడిలో భాగంగా మనకొండూర్ నియోజకవర్గలో జాతీయ మాల మహానాడు నేతలను ముందస్తు అరెస్టు చేసి తిమ్మాపూర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేడి అంజయ్య,జిల్లా ప్రధాన కార్యదర్శి ఎలుక అంజనేయులు, మండల అధ్యక్షులు ఎలుక రాజు మాట్లాడుతూ,ఇలా ప్రభుత్వం ముందస్తు అరెస్టులు చేయడం మంచిది కాదు, నిరసన తెలిపే అవకాశం ఈ ప్రజాస్వామ్య దేశంలో అందరికీ ఉంది,రాబోయే రోజులలో ఏ పార్టీలు అయిన ఏ వ్యక్తులు అయిన బాబాసాహెబ్ గారి జోలికి వస్తే పార్టీలతో సంబంధం లేకుండా తగిన బుద్ధి చెప్పే కార్యక్రమాలు ఉంటాయని హెచ్చరిస్తున్నాం. ఈరోజు మన దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ ఇంకా బ్రతికే ఉన్నది అంటే బాబాసాహెబ్ అంబేద్కర్ గారి వలనేనని తెలియచేస్తూ ప్రజాస్వామ్యంలో ప్రాథమిక హక్కులను కాలరాసే అధికారం ఎవరికీ లేదని , అలా చేసే ఏ పార్టీలైన కాల గర్భంలో కలిసిపోవాల్సిందేనని హెచ్చరిస్తున్నం.. బిజెపి పార్టీకి నిజంగానే దళితులపైన ప్రేమ ఉంటే ఈ భారత దేశానికి మహోన్నత రాజ్యాంగాన్ని అందించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని అవమానించిన అమిత్ షా గారిని వెంటనే బీజేపీ పార్టీ సభ్యత్వాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు

# గురు గోబిద్ సింగ్ మహరాజ్ నగరకీర్తన వేడుకలో పాల్గొన్న ఏమ్మెల్యే రాజేందర్ రెడ్డి



**హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** గురు గోవింద్ సింగ్ జి సిక్కు సమాజానికి అండగా నిలబడి కనీస హక్కులకు పోరాడారని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున హనుమకొండ నానాక్ నగర్ గురుద్వార్ ప్రబంధక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన గురు గోవింద్ సింగ్ జీ మహారాజ్ 358 వ పుట్టిన రోజు వేడుకల్లో ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. సిక్కుమత చరిత్రలో తొలిసారిగా ఖల్సా యోధుల సంఘాన్ని ఏర్పాటు చేసి సిక్కుమత అభ్యున్నతికి పాటుపడ్డారని ఆయన అన్నారు.ఔరంగా జేబు క్రూరత్వం నుంచి సిక్కు జాతిని రక్షించుకుని, వారి ప్రాథమిక హక్కుల కోసం పోరాడి యోధుడిగా ఎదిగిన మహనీయుడు గురు గోవింద్ సింగ్ జీ అని కొనియాడారు. అనంతరం సిక్కు మత ఆచార పద్ధతిలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కార్యకర్తలు,సిక్కు మత గురువులు,భక్తులు పాల్గొన్నారు.

# చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్‌ను ప్రారంభించిన మంత్రులు, ఎమ్మెల్యేలు

**హనుమకొండ ప్రతినిధి, జనవరి 6 (పిసిడబ్ల్యూ న్యూస్):** హన్మకొండలో చిల్డ్రన్స్ ట్రాఫిక్ అవేర్ నెస్ పార్క్ శంకుస్థాపన కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు పాల్గొని ప్రారంభించారు. హన్మకొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ భద్రతా మాసోత్సవాల్లో భాగంగా విద్యార్థుల చేత మంత్రులు కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, ఎంపి కవిత, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, నాగరాజు, రేవూరి ప్రకాశ్ రెడ్డి, తెలంగాణ ఫైనాన్స్ కార్పోరేషన్ ఛైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రతిజ్ఞ చేయించారు. ఉన్నతాధికారులు, అధికారులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# 8న కరీంనగర్‌లో జరిగే లక్ష డప్పులు, వెయ్యి గొంతుల సన్నాహక సదస్సును విజయవంతం చేద్దాం..



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి 06జనవరి(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ జిల్లా: మాదిగ కళామండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి ప్రజా గాయకుడు రామంచ భరత్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ పులుపు మేరకు, వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన నిర్వహణ కమిటీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఏపూరి సోమన్న నేతృత్వంలో ఫిబ్రవరి 7న నాడు హైదరాబాద్ లో జరగబోయే వెయ్యి గొంతులు లక్ష డప్పులు మహా కళా ప్రదర్శన కార్యక్రమాన్ని విజయవంతం చేయడం కోసం జనవరి 8న అలుగునూర్ నుండి మాదిగ కళాకారుల రథయాత్ర ప్రారంభం అవుతుంది అన్నారు.హక్కుల కోసం మొదటిసారి డప్పులు కొడుతున్నంజనవరి 8 నుంచి కళానాయకుల కవాతు మాదిగలంతా పాల్గొని విజయవంతం చేయాలి.ఎస్సీ వర్గీకరణ కోసం 30 ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ జెండా పట్టుకుని మందకృష్ణ మాదిగ పోరాడు తున్నారని, వారు చేపట్టిన కవాతుకు మద్దతుగా మాదిగలంతా సహకరించాలని ప్రజా గాయకుడు రామంచ భరత్ పిలుపునిచ్చారు.దేశంలో అన్ని వర్గాల ప్రజలు వర్గీకరణకు మద్దతు తెలియాయాయని అన్నారు. ఎస్సీలలో ఉన్న 59 కులాల్లో కేవలం ఒక కులం మాత్రమే వ్యతిరేకంగా ఉందని అన్నారు. అన్ని ఉద్యమాల్లో, రాజకీయ పార్టీల గెలుపు ఓటములలో మాదిగ కళాకారుల పాత్ర ఉందని అన్నారు. ఎన్నో మంచి చెడులలో, ఎందరికో డప్పు కొట్టి పాట పాడామని, ఇప్పుడు మొట్టమొదటిసారిగా తమ హక్కుల సాధన కోసం డప్పులు కొట్టబోతున్నామన్నారు. జనవరి 8 నుంచి- ఫిబ్రవరి 7వరకు వెయ్యి గొంతుల-లక్ష డప్పులు కళానాయకుల కవాతు కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సూర్యాపేట జిల్లా కేంద్రంలో ప్రారంభించనున్నారని తెలిపారు. ఎమ్మెస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాట్లాడుతూ ఈ కవాతు కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు, మాదిగ మేధావులు, ఉద్యోగులైన జాతి బిడ్డలను గౌరవించుకుంటూ వారిని సన్మానం చేస్తానని అన్నారు. అలాగే అమరులైన మాదిగ అమరవీరులకు నివాళులు అర్పించడం జరుగుతుందన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ చేస్తానని హామీ ఇవ్వడంతో బలమైన ఆకాంక్షను తెలియజేసేందుకు మొదటిసారి తమ హక్కుల కోసం డప్పు కొట్టబోతున్నట్లు తెలిపారు. అందుకోసం ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా పరిధిలోని మాదిగలు, మాదిగ ఉపకులాల కళానాయకులంతా విధిగా పాల్గొనాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా బెజ్జంకి అనిల్ మాదిగ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు. ఎంఎస్పీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇంజం వెంకటస్వామి మాదిగ. ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు బోయిని కొమురయ్య మాదిగ .మాదిగ కలమండలి జిల్లా అధ్యక్షులు అంబాలా ప్రభాకర్ మాదిగ.మాదిగ కళ మండలి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి రామంచ భారత్ మాదిగ.గన్నేరువరం మండల అధ్యక్షులు రేపాక బాబు మాదిగ.ఉపాధ్యక్షులు కళ్లేపల్లి సురేష్ మాదిగ.ప్రధాన కార్యదర్శి రామంచ సతీష్ మాదిగ.కార్యదర్శి వేధిర ఐలయ్య మాదిగ.సంయుక్త కార్యదర్శి వేధిర రాజకుమార్ మాదిగ.గన్నేరువరం టౌన్ అధ్యక్షులు రామంచ సంపత్ మాదిగ. ఎంఎస్పీ మండల అధ్యక్షులు బొడ్డు శ్రీనివాస్ మాదిగ. మాతంగి అనిల్ మాదిగ.మొదలైన వారు పాల్గొన్నారు.

# ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్

- అన్ని బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్ తప్పనిసరి
- రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి వాహనాల కండిషన్ పరిశీలించాలని, అన్ని బస్సుల్లో ఫస్ట్ ఎయిడ్ కిట్లు తప్పనిసరిగా ఉండేలా చూడాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు.ఈనెల 31 వరకు నిర్వహించనున్న రోడ్డు భద్రత మాస ఉత్సవాలపై రవాణా, ఆర్ అండ్ బి, వైద్యశాఖ, ఆర్టీసీ, ఎక్సైజ్ విద్యాశాఖ తదితర అధికారులతో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి సోమవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో సమన్వయ సమావేశం నిర్వహించారు. పోలీస్ కమిషనర్, ఏసీపీలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నగరంతో పాటు జిల్లాలోని పలు ప్రాంతాల్లో ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్లను గుర్తించాలన్నారు. అక్కడ తక్షణమే భద్రతా ఏర్పాట్లు చేయాలని రోడ్లు భవనాల శాఖ అధికారిని ఆదేశించారు. ఇప్పటికే గుర్తించిన 82 ప్రాంతాలలో 68 చోట్ల ప్రమాదాల నివారణకు తగిన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మిగతావి కూడా పరిష్కరిస్తామన్నారు. పోలీసు శాఖ నోడల్ అధికారి సమన్వయంతో రోడ్డు భద్రతపై అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని రోడ్లు భవనాల శాఖ ఈ ఈ ని ఆదేశించారు.జిల్లాలో కొన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు మెయిన్ రోడ్డును ఆనుకొని ఉన్నాయని, అలాంటి చోట్ల సూచికలను ఏర్పాటు చేయించాలని జిల్లా విద్యాధికారిని ఆదేశించారు. పాఠశాలలో, కళాశాలలో రోడ్డు భద్రతకు సంబంధించిన అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించాలన్నారు. విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనల అవగాహన కోసం ఒక పాఠశాలలో ట్రాఫిక్ పార్క్ ని ప్రారంభించాలని అన్నారు. ఆర్టీసీ, పాఠశాల బస్సులలో తప్పనిసరిగా ఫస్ట్ ఎయిడ్ కిట్ ఉండాలని, ప్రమాదాల నివారణకు ఒక కాల్ సెంటర్ ఏర్పాటు చేసి హెల్ప్ లైన్ నెంబర్ ను ప్రతి బస్సుకు ఉండేలా చూడాలని ఆర్టీసీ, వైద్యారోగ్య అధికారులను ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల బోర్డులపై అత్యవసర ఫోన్ నెంబర్ విధిగా ఉండాలని తెలిపారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలు ఏ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోకి వస్తాయో గుర్తించి అక్కడి సిబ్బంది పోలీసుల సమన్వయంతో పనిచేయాలన్నారు. రోడ్డు రవాణా శాఖ అధికారులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తూ కండిషన్లో లేని వాహనాలపై తగు చర్య తీసుకోవాలన్నారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మాట్లాడుతూ ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నచోట్ల వద్ద నివారణకు తగు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ను కోరారు. పోలీస్ శాఖ తరఫున ప్రమాదాల నివారణకు ఒక నోడల్ అధికారిని నియమిస్తామన్నారు. ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి కండిషన్ లో లేని వాహనాలను గుర్తించాలని సూచించారు. ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్న చోట్ల నెట్వర్క్ హాస్పిటల్ సిబ్బంది, అంబులెన్స్ వంటివి సిద్ధంగా ఉంచుకోవాలని, ఏవైనా ప్రమాదాలు జరిగితే గోల్డెన్ అవర్లో ప్రాణాలు కాపాడగలమని తెలిపారు. రోడ్లు భవనాల శాఖ, మున్సిపల్ సమన్వయంతో అవసరమైన చోట మరమ్మతులు చేస్తే ప్రమాదాల నివారించవచ్చని సూచించారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ కమిషనర్ చాహత్ బాజ్పేయి, ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, రోడ్లు భవనాల శాఖ ఈఈ జి సాంబశివరావు, డిఈఈ మనోహర్, ఆర్టీసీ డిప్యూటీ ఆర్.ఎం భూపతిరెడ్డి, డిప్యూటీ ట్రాన్స్పోర్ట్ కమిషనర్ పురుషోత్తం, జిల్లా వైద్యాధికారి జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ ...

- యోగా నిత్యజీవితంలో ఓ భాగం కావాలి...
- యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర....

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి 06జనవరి(పీసీడబ్ల్యూ న్యూస్):** యోగా అనేది ఆధ్యాత్మిక క్రమశిక్షణ లాంటిదని, యోగ మనసు, శరీరం మధ్య సామరస్యాన్ని తీసుకురావడంపై దృష్టి పెడుతుందని , ఆరోగ్యకరమైన జీవనానికి యోగ ఎంతో ఉపయోగపడుతుందని, ప్రతి ఒక్కరి నిత్యజీవితంలో యోగ ఒక భాగం కావాలని యోగా నిపుణులు, ప్రాంత యోగ విశేష ప్రముఖులు పొట్లూరి భలేంద్ర అన్నారు. మాధవ సేవ సమితి కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో ఉచిత యోగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన ముందుగా యోగా విశిష్టతను తెలియజేసి , ఆసనాలు, ప్రాణాయామం ఆరోగ్య జాగ్రత్తల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ విభాగ్ సహా సంఘచాలక్ రమణాచారి , మాధవ సేవ సమితి అధ్యక్షులు యెలంకి హన్మంతరావు . సమితి సంయుక్త కార్యదర్శి కామారపు ప్రసాద్ పాల్గొన్నారు.




# అన్నార్థులకు సేవా చేయడంలోనే ఆనందం

**కరీంనగర్ జిల్లా ప్రతినిధి, జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** బాలాజీ అన్నపూర్ణ సేవాసమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో రోగుల బంధువులకు నిత్యాన్న భోజన పంపిణీ కార్యక్రమం రెండవ వార్షికోత్సవం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ అన్నార్తులకు సేవా చేయడం లోనే ఆనందం వుంటుంది సుదూర ప్రాంతాల నుండి ఇక్కడ చికిత్స పొందుతున్న వారి కుటుంబ సభ్యులకు ఉచితంగా అల్పాహారం, భోజనం అందించడం అభినందనీయమని అన్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులతో పాటు ఉంటున్న వారికి భోజనం వడ్డించారు. ఈ సందర్భంగా సేవా సమితి ఆధ్వర్యంలో పలువురు పేద మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ బదిరుల పాఠశాలకు సీసీ కెమెరాలు, గ్రైండర్, సౌండ్ సిస్టం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ ఆర్ఎంవో నవీన, బాలాజీ సేవా సమితి ఫౌండర్ రాచమల్ల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# టీఎన్జీఓస్ సంఘం చలో హైదరాబాద్



**పెద్దపల్లి,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** టిఎన్జిఓఎస్ సెంట్రల్ యూనియన్ రాష్ట్ర రాజధాని హైదరాబాద్ లోని లలితకల తోరణం లోరాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్, రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి సీతక్క , రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్ ,ఇతర ప్రముఖులు, రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి వచ్చే టిఎన్జిఓ ల సమక్షంలో భారీగా నిర్వహించ తలపెట్టిన వార్షిక డైరీ మరియు క్యాలెండర్ ఆవిష్కరణ కర్యక్రమంలో భాగంగా టీఎన్జీఓఎస్ సెంట్రల్ యూనియన్ పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా టీ ఎన్ జి ఒ ల సంఘం అధ్యక్షుడు బొంకూరి శంకర్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ నుండి భారీ సంఖ్యలో ఉద్యోగులు బయల్దేరి వెళ్లారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పిస్క సత్యనారాయణ, కోశాధికారి శ్రీనివాస్, ప్రవీణ్, మహేందర్ రెడ్డి, ఇతర సంఘ బాధ్యులు మరియు భారీ సంఖ్యలో ఉద్యగాలు ఉన్నారు.

# సి.ఎం. కప్ 2024కు రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పెద్దపల్లి విద్యార్థినీ..



**పెద్దపల్లి,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** పల్లెల నుండి ప్రపంచ స్థాయి వరకు ఎదగాలని సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కరాటే సెలక్షన్లో పెద్దపల్లి పట్టణంలోని గాయత్రి విద్యానికేతన్ లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని డి. స్ఫూర్తి జిల్లాలో సెలెక్ట్ అయి డిసెంబర్ 30 నుండి జనవరి 2వ తేదీ వరకు హైదరాబాద్ యూసుఫ్ గూడా, లోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో పాల్గొని, ప్రశంస పత్రము పొందినట్లు కరాటే మాస్టర్ మల్యాల రామస్వామి ఒక ప్రకటనలో తెలియజేశారు. డి.స్ఫూర్తి ని గాయత్రి విద్యానికేతన్ చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ అల్లెంకి రజనీ దేవి,ప్రిన్సిపల్ విజయ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

# అభివృద్ధిలో దూసుకుపోతున్న 23వ డివిజన్: కార్పొరేటర్ రాసాల వెంకటేష్



**మేడ్చల్, జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** మేయర్ తోటకూర అజయ్ కుమార్ యాదవ్ మరియు 23 డివిజన్ కార్పొరేటర్ రాసాల వెంకటేష్ అనుశ్రీ కాలనీ లో పార్క్ ప్రహరీ గోడ పనులకు శంకుస్థాపన చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ కొత్త స్రవంతి కిషోర్ గౌడ్, కార్పొరేటర్ రాసాల వెంకటేష్, కాలనీ అధ్యక్షులు బాపురెడ్డి , ప్రధాన కార్యదర్శి శేఖర్ , కోశాధికారి సురేష్ గౌడ్ , వైస్ ప్రెసిడెంట్ సంతోష్ , సీనియర్ నాయకులు కాలనీ వాసులు పాల్గొన్నారు.

# పీఆర్టియు టీఎస్ కాలమానిని ఆవిష్కరణ

**సుల్తానాబాద్,జనవరి06(పీసీడబ్ల్యూ న్యూస్):** సుల్తానాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ ను ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ దివాకర్ గవర్నమెంట్ హైస్కూల్ కాంప్లెక్స్ హెడ్మాస్టర్ రత్నాకర్ రెడ్డి,మండల అధ్యక్షులు మహేశ్వర్,మండల సెక్రెటరీ శ్రీ కోటేశ్వరరావు,మండల అసోసియేట్ ప్రెసిడెంట్ శివశరణం, జిల్లా సెక్రెటరీ రాజేశం,ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొని 2025 నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, పెద్దపల్లి జిల్లాలోని సుల్తానాబాద్ మండలం విద్యాశాఖ అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు.

